PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 14 | విజయవాడ, బుధవారం 14 ఆగస్టు 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 14 August 2024 | Rs

సిటీ◆

ఐదారు రోజుల్లో గేటు ఏర్పాటు

- ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం
- తుంగభద్ర డ్యాం పరిశీలనలో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య

6

వినేశ్ పిటిషన్‌పై తీర్పు 16కి వాయిదా



పారిస్ : భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ పిటిషనుపై కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (సీఏఎస్) సింగిల్ జడ్జి బెంచ్ తన తీర్పును ముచ్చటగా మూడోసారి వాయిదా వేశారు. పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 50 కేజీల విభాగంలో ఫైనల్స్‌కు చేరి కనీసం సిల్వర్ మెడల్ ఖాయం చేసుకున్నప్పటికీ.. 100 గ్రాముల అధిక బరువు కారణంగా రజతం పతకం లాగసుకోవడాన్ని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ఆర్టికల్ 18 ప్రకారం వినేశ్ ఫోగట్ న్యాయస్థానంలో సవాల్ చేసింది. పారిస్ ఒలింపిక్స్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీఏఎస్ ప్రత్యేక బెంచ్ వినేశ్ ఫోగట్ సహా యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, ఐఓఏలను వాదనలను వినేసింది. ఆగస్టు 11న తీర్పు రావాల్సి ఉండగా.. తొలుత 13కు వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా పడింది. ఆగస్టు 16న సీఏఎస్ తన తుది తీర్పు ఇవ్వనుంది.

ప్రైవేటుతో పోటీ

విద్యాశాఖపై సమీక్షలో సిఎం దిశా నిర్దేశం

పాఠశాలలకు రేటింగ్

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిలబస్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రైవేటు విద్యాసంస్థలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖపై మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ దిశగా ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అవసరమైతే పాఠశాలలకు రేటింగ్ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించాలని, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా సిలబస్ రూపొందించాలనీ చెప్పారు. సిలబస్ కోసం విద్యారంగ నిపుణులు, మేధావులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే 10, 20 ఏళ్లకు ఏమి అవసరం ఉంటుందో గుర్తించి బోధిస్తే మంచి ఫలితాలు ఉంటాయని సిఎం అన్నారు. పాఠశాల విద్యపై ప్రభుత్వం రూ.32 వేల కోట్లు ఖర్చు చేస్తోందని, క్షేత్రస్థాయిలో దీనికి తగిన ఫలితాలు కనిపించాలని అన్నారు. బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరేలా చర్యలు తీసుకోవాలని, ఒక్కరు కూడా బయట ఉండటానికి వీలులేదని చెప్పారు. ప్రైవేటు స్కూళ్ల తరహాలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పేరెంట్ ,టీచర్ మీటింగ్‌లను నిర్వహించాలని సూచించారు. కర్నూలు జిల్లాలో వలస కార్మికుల పిల్లలు స్కూళ్లకు దూరమవుతున్నారని అధికారులు చెప్పగా వారిని రెసిడెన్షియల్ స్కూళ్లలో చేర్పించాలని సిఎం చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న గ్రౌండ్లను సద్వినియోగం చేసుకుని, పిల్లలను స్పోర్ట్స్ రిపోర్ట్స్ కార్డు కూడా ఇవ్వాలని అన్నారు. జిఒ నెంబరు 117పై విద్యారంగ నిపుణులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. స్కూళ్లలో ఇంగ్లీషుతోపాటు మాతృభాష తెలుగుకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. గత ప్రభుత్వ విధానాలతో పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోయాయని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో డ్రాపౌట్స్ పెరిగాయన్నారు. త్వరలో ప్రారంభం కానున్న జన్మభూమి కార్యక్రమంలో గ్రామాల్లో ఎవరైనా పాఠశాలలు అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తే వారిని ప్రోత్సహించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన అమలులో లోపాలు లేకుండా చూడాలన్నారు. పిల్లలకు పెట్టే ఆహారంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, టీచర్ల నుండి విడివిడిగా ఐవిఆర్ఎస్ పద్ధతిలో ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని మిగతా 7లో

ప్రభుత్వ పాఠశాలలు	44,570
ఎయిడెడ్ పాఠశాలలు	813
పదిమంది కంటే తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలు	5,520
20మంది కంటే తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలు	8,072
ప్రభుత్వ విద్యార్థుల సంఖ్య	35,14,948
ఎయిడెడ్ విద్యార్థుల సంఖ్య	92,579
ప్రైవేటు విద్యార్థుల సంఖ్య	34,15,948
ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఖ్య	1,87,996
ఎయిడెడ్ ఉపాధ్యాయుల సంఖ్య	3,396

బియ్యం అక్రమ రవాణాకు ఆర్గానిక్ దారి!

నాన్ ఆర్గానిక్ రైస్ ఎగుమతులపై కేంద్రం నిషేధం

ఏనాడూ దిగుమతి చేసుకోని దేశాలకు డంప్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఆర్గానిక్ (సేంద్రీయ) బియ్యం ముసుగులో అక్రమంగా మామూలు బియ్యం (నాన్ ఆర్గానిక్) దేశం దాటుతున్నాయి. ధరల నియంత్రణకంటూ బియ్యం ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించాక ఆర్గానిక్ ఎగుమతులు భారీగా పెరగడంతో అక్రమ రవాణా సాగుతున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో విదేశాలకు తరలిన ఆర్గానిక్ బియ్యం విదేశీ కార్పొరేట్ కంపెనీ, అదానీ గ్రూపు నిర్వహించే పోర్టుల నుంచి రవాణా కావడంతో స్కాం జరిగిందన్న సందేహాలకు బలం చేకూరుతోంది. గతంలో ఏనాడూ మన దేశం నుంచి ఆర్గానిక్ బియ్యాన్ని దిగుమతి చేసుకోని దేశాలకు తరలడంతో ఏదో జరిగిందన్న సందేహాలు ప్రముఖంగా ముందుకొస్తున్నాయి. మన రాష్ట్రంలో కాకినాడ పోర్టు నుంచి భారీగా రీసైక్లింగ్ బియ్యం ఎగుమతి అయ్యాయన్న ఆరోపణలు ఈ కాలంలోనే వెలుగులోకొచ్చాయి.



ఆధారం : ఏప్రిల్, జూలై మధ్య జరిగిన వాణిజ్య గణాంకాలు

భారీగా తరలింపు

2024-25 ఆర్థిక సంవత్సరంలో తొలి నాలుగు మాసాల్లో భారతదేశం నుంచి ఆర్గానిక్ బియ్యం ఎగుమతులు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం కంటే ఎక్కువగా ఉన్నాయి. ఎగుమతులు పెరుగుతున్నాయనే ముడి బియ్యం, విరిగిన బియ్యం రవాణాపై కేంద్ర ప్రభుత్వం గత జులైలో నిషేధం విధించింది. ఈ నిషేధాన్ని ఆర్గానిక్ ముసుగులో కొందరు వ్యాపారులు, ప్రభుత్వం, అధికారులు కుమ్మక్కయి ఉల్లంఘించినట్లు కనిపిస్తోందని వాణిజ్య వర్గాలు చెబుతున్నాయి. నాన్‌ఆర్గానిక్ బియ్యం ఎగుమతికి ఆర్గానిక్ మార్గాన్ని అక్రమార్కులు ఎంచుకున్నారని అర్థమవుతోంది. 2023-24 సంవత్సరం మొత్తమ్మీద 1,07,727 టన్నులు ఆర్గానిక్ బియ్యం ఎగుమతి కాగా, ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లో ఎగుమతులు 1,46,585 టన్నులు. ట్రేడింగ్ వర్గాలకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ముడి బియ్యం 1,27,120 టన్నులు కాగా విరిగిన బియ్యం 8 వేల టన్నులు, మిగిలినవి ఉప్పుడు బియ్యం. ఎగుమతులను పరిశీలిస్తే రెండు ప్రధాన అంశాలు ఆసక్తికరంగా ఉన్నాయి. సరుకు ల్యాండింగ్, ఎగుమతి అత్యధికంగా జెఎన్‌పిటి (60,809 టన్నులు) ప్రభుత్వరంగం, సోనీపట్ ఇన్‌ల్యాండ్ కంటైనర్ డిపో (60,624 టన్నులు) విదేశీ కార్పొరేట్, ముంద్రా (26,049 టన్నులు) అదానీ గ్రూపు, కాండ్లా (25,100 టన్నులు) ప్రభుత్వరంగం పోర్టుల్లో నుంచి జరిగింది. అలాగే మన దేశం నుంచి వియత్నాం 22,166 టన్నులు, అంగోలా 22,100 టన్నులు, మొజాంబిక్ 16,457 టన్నులు, కెన్యా 11,801 టన్నులు ఎగుమతి అయ్యాయి. ఈ దేశాలేవీ మన దేశం నుంచి గతంలో ఆర్గానిక్ బియ్యాన్ని దిగుమతి చేసుకోలేదు. ఇండియా నుంచి ఆర్గానిక్ బియ్యం ప్రధాన కొనుగోలు దారులైన అమెరికా, నెదర్లాండ్స్ ఈ కాలంలో వరుసగా 13,626 టన్నులు, 16,457 టన్నులు కొనుగోలు చేశాయి. 'వియత్నాం, మడగస్కార్, కెన్యా, మొజాంబిక్, ఇతర ఆఫ్రికా దేశాలు, మలేషియా ఆర్గానిక్ బియ్యం సంప్రదాయ దిగుమతిదారులు కాదు. ఆఫ్రికా దేశాలు సోనా మసూరిని, ఆర్గానిక్ బియ్యాన్ని ఇంత పరిమాణంలో ఎన్నడూ దిగుమతి చేసుకోలేదు. ఆఫ్రికా దేశాలు ఆర్గానిక్ బియ్యం ధరలను భరించలేవు' అనేది వ్యాపార వర్గాల అభిప్రాయంగా ఉంది.

ధరలు క్షీణించాయి

గతేడాది అక్టోబర్ నుంచి ఆర్గానిక్ బియ్యం ధరలు తగ్గాయి. ముడి బియ్యంపై నిషేధం విధించిన నిరుడు జులైలో రెండింటి ధరలూ సమానంగా ఉన్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో టన్ను ధర 940 డాలర్లు ఉండగా 2024 జూన్‌లో 529 డాలర్లకు తగ్గింది. అయితే తిరిగి జులైలో పెరుగుదల ఉంది. పాకిస్తాన్, మయన్మార్ దేశాలు నాన్ ఆర్గానిక్ రైస్‌కు టన్నుకు 450 డాలర్లుగా కోట్ చేస్తున్నాయని ఢిల్లీకి చెందిన ఒక వ్యాపారి తెలిపారు. ఆర్గానిక్ బియ్యం ధర ఎక్కువ పలుకుతుంది. వాటిని టన్నుకు 500 డాలర్లకంటే తక్కువకు ఎలా అమ్ముతారని కొందరు వ్యాపారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో ఆర్గానిక్ రైస్ ఎగుమతులు ఊపందుకున్నాయని, 2022-23 నుంచి అవి పెరిగాయని ట్రేడర్లు చెబుతున్నారు. బియ్యం రవాణాపై కేంద్రం ఆంక్షలు విధించడంతో ఆర్గానిక్ ఎగుమతులు పెరిగాయని, కొందరు వ్యాపారులు ఆర్గానిక్ పేరిట మామూలు బియ్యం ఎగుమతికి అక్రమ దారులు వెతుక్కున్నారని తెలుస్తోంది. తృణధాన్యాల ఎగుమతులను అరికట్టడానికి ముందు ఆర్గానిక్ బియ్యం ఎగుమతుల్లో వృద్ధి మిగతా 7లో

బదిలీలకు రంగం సిద్ధం

- నేడు ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం
- రేపటిలోగా ఉత్తర్వులు?
- 31లోగా ప్రక్రియ పూర్తి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు మార్గం సుగమమైంది. ఈ ప్రకియను శుక్రవారం (16వ తేది) నుండి 30వ తేదీలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. బదిలీలు పూర్తిస్థాయిలో చేపడతారా లేక కేవలం వర్క్ ఫ్రమ్ అడ్జెస్ట్‌మెంట్ కింద చేపడతారా అనే అంశంపై ఉద్యోగ సంఘాల్లో చర్చ నడుస్తోంది. విద్యాశాఖకు సంబంధించిన ప్రక్రియను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై నేటి ఉదయం 10.30 గంటలకు గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశం అనంతరం బదిలీల విధివిధానాలకు సంబంధించి తుది నిర్ణయం తీసుకుని జిఓ విడుదల చేస్తారని సమాచారం. గురువారం సాయంత్రం లోగా జిఓ విడుదలవుతుం దని భావిస్తున్నారు. బదిలీలకు సంబంధించిన జనరల్ జీఓ విడుదలైన అనంతరం ఆయా శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు వేర్వేరుగా జీఓలు, గైడ్‌లైన్స్ విడుదల చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగ వర్గాల్లో బదిలీల ప్రక్రియపై తీవ్ర ఉత్సుకత నెలకొంది. ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టనున్న బదిలీలు జీర్ బేస్డ్ కాకుండా కొన్ని పరిమితులకు లోబడి ఉండొచ్చని ఉద్యోగ సంఘాలు పేర్కొంటున్నాయి.

తెలంగాణ ఉద్యోగులు రిలీవ్

రాష్ట్రంలో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులను మంగళవారం రిలీవ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్‌టి నెంబరు 1412 ను విడుదల చేసింది. తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి కేటాయించిన 122మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులను ఎట్టకేలకు వారి స్వరాష్ట్రానికి పంపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ శాఖల్లో బదిలీ...?

విశ్వసనీయ సమాచారం మేరకు రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వివిధ ఆదాయ పన్నుల శాఖలు, గ్రామ, వార్డు సచివాలయాల డిపార్ట్‌మెంట్లలోని ఉద్యోగులకు బదిలీలు జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు మార్గదర్శకాలు సిద్ధమైనట్లు సమాచారం ఉపాధ్యాయుల బదిలీలపై నేడు జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు.

రెవిన్యూ సదస్సులు వాయిదా : మంత్రి అనగాని

ఉద్యోగుల బదిలీల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో 15వ తేది ప్రారంభం కావాల్సిన రెవెన్యూ సదస్సులను వాయిదా వేస్తున్నట్లు ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మీడియా ప్రతినిధులతో మంగళవారం మాట్లాడిన ఆయన ఉద్యోగుల బదిలీల ప్రక్రియ నెలాఖరుతో ముగుస్తుందని, అనంతరం సెప్టెంబరు మొదటి వారం నుంచి సదస్సులు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో పనిచేసే పాత అధికారులతోనే ఈ సదస్సులు నిర్వహిస్తే సరైన ఫలితాలు రావని, ప్రజలకు న్యాయం జరగదని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయంలో భూ లావాదేవీల్లో జరిగిన అక్రమాలను రెవెన్యూ సదస్సుల్లో నిగ్గు తేల్చనున్నట్లు ఆయన తెలిపారు. అగ్రిగోల్డు భూములు వివాదం ఇప్పటికే కోర్టు పరిధిలో ఉన్న నేపథ్యంలో ఆ భూముల రిజిస్ట్రేషన్లు జరగడానికి వీలు లేదని ఒక ప్రశ్నకు జవాబుగా మంత్రి చెప్పారు.

వైద్య ఆరోగ్య రంగంలో పిపిపి వద్దు

- సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైద్య ఆరోగ్య రంగంలో పిపిపి ఆలోచనను మానుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ పార్టీ కార్యదర్శి వి. శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైద్య ఆరోగ్య రంగం సమీక్ష సందర్భంగా నియోజకవర్గ ఆస్పత్రులు పిపిపి విధానంలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వెల్లడించిన విషయాన్ని ఈ ప్రకటనలో ఆయన ప్రస్తావించారు. దీనర్థం పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్‌తో ప్రైవేటు రంగానికి ప్రభుత్వ ఆస్పత్రులు ధారాదత్తం చేయడమేనని పేర్కొన్నారు. రెండు దశాబ్దాలుగా పిపిపి విధానం అమలుచేసినందువల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనమూ కలగలేదని తెలిపారు. ప్రభుత్వ రంగంలో వైద్యం ఉంటేనే సామాన్య, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని పేర్కొన్నారు. పిపిపి విధానం కేవలం ప్రైవేటు యాజమాన్యాల లాభాల కోసం ఉపయోగపడు తుందని అనుభవాలు చెబుతున్నాయని, ఈ విధానం అమలు చేసే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. వైద్య ఆరోగ్య రంగంలో పూర్తి బాధ్యత తీసుకుని వైద్య సిబ్బందిని, వసతులనూ కల్పించాలని డిమాండు చేశారు.

మెడికల్‌లో ఇడబ్ల్యుస్ కోటాపై స్టే

- జిఓ అమలును నిలిపేసిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

మైనార్టీ కాలేజీలు మినహా అన్ని ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్ల భర్తీలో పది శాతం ఇడబ్ల్యుఎస్ (ఆర్థిక బలహీన వర్గాలు)లకు కేటాయించాలనే జిఓ 94 అమలును హైకోర్టు నిలిపేసింది. ఈ నెల 6న జారీ చేసిన జిఓ 94ను సవాలు చేస్తూ విజయనగరం జిల్లాకు చెందిన పోగిరి ఛరిష్మా, గుంటూరు జిల్లాకు చెందిన అప్పారి సాయి వెంకట ఆదిత్య, యమవరపు మృదులత దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసి) గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా జిఓ ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇడబ్ల్యుఎస్ కోటా కింద 10 రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే ఉన్న సీట్లలో కాకుండా దామాషా ప్రకారం సీట్ల సంఖ్యను పెంచి, చేయాలని పిటిషనర్ల వాదనతో ప్రాథమికంగా ఏకీభవించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్ఎంసి, డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య విశ్వ విద్యాలయాలకు నోటీసులిచ్చింది. విచారణను ఈ నెల 20కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది.'ఇడబ్ల్యుఎస్ కోటాను అమలు చేయాలనుకుంటే ఎన్ఎంసి అనుమతి తీసుకుని దామాషా ప్రకారం చేయాలి. సీట్ల సంఖ్యను పెంచకుండా, ఉన్న సీట్లలో 10 శాతం సీట్లను ఇడబ్ల్యుఎస్ కింద భర్తీ చేయడం చెల్లదు' అని పిటిషనర్ల వాదన. ఎన్ఎంసి ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారమే రాష్ట్రం నిర్ణయం తీసుకుందని ప్రభుత్వం తెలిపింది. కాలేజీలను ఎన్ఎంసి అధికారులు సందర్శించి మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో అదనపు సీట్ల అభ్యర్థనను తోసిపుచ్చారని వివరించింది. వాదనల తర్వాత జిఓ 94 అమలును నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు వెలువడ్డాయి.

గాజు గ్లాసు గుర్తు వివాదం ఎలక్షన్ ట్రిబ్యునల్‌లో తేల్చుకోండి : హైకోర్టు

ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తులపై అభ్యంతరాలను ఎన్నికల ట్రిబ్యునల్‌లో తేల్చు కోవాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గత సార్వత్రిక ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఇసి నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ గుహనాథన్ నరేందర్, జస్టిస్ మండవ కిరణ్మయితో కూడిన డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ, దళిత బహుజన పార్టీలు దాఖలు చేసిన పిటిషన్లపై ఇసికి ఉత్తర్వులు జారీకి సింగిల్ జడ్జి గతంలో నిరాకరించారు. దీంతో పిటిషనర్లు దాఖలు చేసిన అప్పీళ్లను విచారించిన బెంచ్ ఎలక్షన్ ట్రిబ్యునల్‌లో తేల్చుకోవాలని చెప్పి పిటిషన్లు పరిష్కారమైనట్లుగా ప్రకటించింది. ఇసి వాదనను ఆమోదించింది.

ఇస్రో శాస్త్రవేత్తలే నిజమైన హీరోలు

- డిప్యూటీ సిఎం పవన్

రాకెట్ అనుసంధానాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- సూళ్లూరుపేట (తిరుపతి)

బాలీవుడ్ సినిమాకు అయ్యే ఖర్చు కంటే తక్కువతో రాకెట్ ప్రయోగాలు చేస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలే నిజమైన హీరోలని రాష్ట్ర డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు మనకు ప్రత్యక్షంగా కనిపించే దేవుళ్లని అన్నారు. తిరుపతి జిల్లా శ్రీహరి కోటలోని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో అంతరిక్ష దినోత్సవ వేడుకలను మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ జాతీయ అంతరిక్ష దినోత్సవానికి తనని ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని, శాస్త్రవేత్తలపై తనకు అపారమైన గౌరవం ఉందని అన్నారు. ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టాలంటే ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి ఉంటారని కొనియాడారు. ఒకే వ్యోమనౌక ద్వారా 108 శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపించడం అంటే మాటలు కాదని, అది మన శాస్త్రవేత్తలకే సాధ్యమైందని పేర్కొన్నారు.. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోగాలు చేయడం ఇస్రోకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో షార్ డైరెక్టర్ రాజరాజన్, డిప్యూటీ డైరెక్టర్ రఘురాం, అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్, షార్ కంట్రోలర్ శ్రీనివాసులు రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన రోడ్డు వేయాలి...

బెంగళూరు నుండి ఉపగ్రహాలను తీసుకొచ్చే మార్గంలోని రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, దీనివల్ల ఇబ్బంది కలుగుతోందని పవన్ కల్యాణ్ దృష్టికి శాస్త్రవే త్తలు తీసుకెళ్లారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి కలెక్టర్‌తో మాట్లాడారు. బుచ్చినాయుడు కండ్రిక నుంచి మన్నారు, పోలూరు వరకు శ్రీ కాళహస్తి రోడ్డును 17 కిలోమీటర్ల మేర యుద్ధ ప్రాతిపదికన వేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి నిధులను ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే సమకూరుస్తానన్నారు.

ఎన్నికల్లో పోటీ చేయడంలేదు : టిడిపి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తమ పార్టీ తరపున ఎవరూ పోటీ చేయడం లేదని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సంఖ్య తక్కువగా ఉందని పెద్దల సభనే రద్దు చేయాలని ఆలోచన చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు. ఆయన వైఖరి వల్లే ప్రజలు అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా చేశారని, పెద్దల సభలోనైనా వైసిపి నాయకులు సక్రమంగా వ్యవహరించాలని సూచించారు. మంత్రి అనిత మాట్లాడుతూ శాసన మండలి వద్దన్న జగన్ ఇప్పుడు అభ్యర్థిని పోటీకి పెట్టారని అన్నారు.

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

ఈ నెల 30న ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు సమర్పించే గడువు మంగళవారంతో ముగిసింది. సోమవారం వైసిపి అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, స్వతంత్ర అభ్యర్థిగా షఫీ ఉల్లా నామినేషన్లు వేశారు. బుధవారం నామినేషన్ల పరిశీలన ఉంది. స్వతంత్ర అభ్యర్థి షఫీ ఉల్లా పోటీ నుంచి ఉపసంహరించుకుంటే బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉంది.

అగ్రిగోల్డ్ భూముల అక్రమాలపై

మాజీ మంత్రి జోగి ఇంట్లో ఎసిబి తనిఖీలు

- కుమారుడు రాజీవ్, సర్వేయర్ రమేష్ అరెస్టు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి, ఇబ్రహీంపట్నం

మాజీ మంత్రి, వైసిపి నాయకులు జోగి రమేశ్ కుమారుడు రాజీవ్‌ను ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. గొల్లపూడిలోని ఎసిబి కార్యాలయానికి తరలించి విచారిస్తున్నారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురంలోని అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో ఆయనను అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో మొత్తం తొమ్మిది మందిపై కేసు నమోదైంది. సిఐడి నమోదు చేసిన కేసులోనే ఎసిబి సెక్షన్ల కింద కూడా కేసు పెట్టారు. దీనిలో ఎ1గా రాజీవ్, ఎ2గా జోగి రమేశ్ బాబాయ్ వెంకటేశ్వరరావు ఉన్నారు. వీరిపై ఐపిసి 420, 409, 467, 471, 120 (బి) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో విజయవాడ రూరల్ తహసీల్దార్ జాహ్నవి, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, విజయవాడ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు, మండల సర్వేయర్ రమేష్, సర్వేయర్ దేదీప్య, అడుసుమిల్లి మోహనరంగదాసు, వెంకట సీతామహాలక్ష్మి నిందితులుగా ఉన్నారు.

అరెస్టయిన జోగి రమేష్ కుమారుడు రాజీవ్

అంతకుముందు ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ ఇంట్లో తెల్లవారుజామున ఐదు గంటల నుండి 15 మంది ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురంలోని సిఐడి జప్తులో ఉన్న భూములను కొనుగోలు చేసి విక్రయించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరిగాయి.

అక్రమాలు ఇలా...

ఎసిబి కథనం ప్రకారం... ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో సిఐడి అటాచ్‌మెంట్‌లో ఉన్న అగ్రిగోల్డ్ భూములను జోగి రమేశ్ కుమారుడు జోగి రాజీవ్, బాబాయ్ జోగి వెంకటేశ్వరరావు కొనుగోలు చేశారు. ఆ భూమి రికార్డులను తారుమారు చేసి సర్వే నెంబరు కూడా మార్చేశారు. సర్వే నంబర్ 88లో భూమి కొని.. దానిని సర్వే నంబర్ 87లోకి మార్చాలని రిజిస్ట్రేషన్ శాఖపై ఒత్తిడి తెచ్చారు. జోగి వెంకటేశ్వరరావు, జోగి రాజీవ్ పేరుతో గతేడాది ఏప్రిల్ 29న స్వీయ దిద్దుబాటు దస్తావేజులంటూ దొంగ పత్రాలు సృష్టించారు. అదే భూమిని మే 31న పడిగిపాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు విక్రయించారు. గ్రామ సర్వేయర్ దేదీప్య ఎటువంటి సర్వే నిర్వహించకుండానే సర్వే చేసినట్లు, సర్వే సమయంలో సరిహద్దుదారులైన అద్దేపల్లి కిరణ్, రాంబాబులకు నోటీసులిచ్చినట్లు, వారు కూడా నిర్ధారించినట్లు దొంగ రికార్డులు సృష్టించారు. అగ్రిగోల్డ్ సంస్థ ఫిర్యాదు నేపథ్యంలో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.

రమేష్ పాత్రపైనా విచారిస్తున్నాం : ఎసిబి ఎఎస్‌పి

అగ్రిగోల్డ్ భూముల విషయంలో అవకతవకలు కుట్ర ప్రకారమే జరిగాయని ఎసిబి అడిషనల్ ఎస్‌పి సౌమ్యలత తెలిపారు. ఈ కేసులో జోగి రాజీవ్, మండల సర్వేయర్ రమేష్‌లను అరెస్టు చేశామని చెప్పారు. సిఐడి అధికారుల నివేదికను కూడా తెప్పిస్తున్నామని తెలిపారు. పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామని చెప్పారు. తమ మిగతా 7లో

యూరప్‌లో ప్రకాశం జిల్లా యువకుడు మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల (ప్రకాశం జిల్లా)

బతుకుదెరువు కోసం విదేశాలకు వెళ్లిన ప్రకాశం జిల్లా యువకుడు విగతి జీవిగా మారాడు. రూ. రెండు లక్షలు ఇస్తేనే శవాన్ని చూపిస్తామంటున్నారని యువకుడి తండ్రి ఆవేదన వ్యర్తం చేశారు. ఈ ఘటన మంగళవారం వెలుగుచూసింది. యువకుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం హసనాబాద్ గ్రామానికి చెందిన ఒంటేరు చిన్న ఆవులయ్య, రాజేశ్వరిలకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు ఒంటేరు శివనారాయణ (30) బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించేవారు. అవకాశం రావడంతో ఏడు నెలల క్రితం యూరప్‌లోని అర్మేనియాలో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో చేరారు. అక్కడ పరిచమైన ఇద్దరు స్నేహితులతో కలిసి ఈ నెల ఎనిమిదిన ఒక పార్టీకి వెళ్లారు. హాస్టల్‌కు వచ్చిన తర్వాత శివనారాయణకు వాంతులు, విరేచనాలు అయ్యాయి. ఈ విషయం హసనాబాద్‌లోని తండ్రి చిన్న ఆవులయ్యకు ఫోన్ చేసి చెప్పారు. తర్వాత రోజు చిన్న ఆవులయ్యతో శివనారాయణ స్నేహితులు మాట్లాడారు. ఆస్పత్రిలో చేర్పించామని, వైద్యులు చికిత్సలు అందిస్తున్నారని చెప్పారు. సోమవారం నాడు చిన్న ఆవులయ్యకు 10న శివనారాయణ మృతి చెందాడనే సమాచారం తెలిసింది.

రూ.రెండు లక్షలు ఇస్తేనే శవాన్ని చూపిస్తాం..

చనిపోయిన తన కొడుకు శవాన్నైనా పంపించండి అంటూ ఫోన్‌లో ప్రాధేయపడుతున్నా అతని స్నేహితులు కనికరించడం లేదని శివన్నారాయణ తల్లిదండ్రులు కన్నీరు పెట్టుకుంటున్నారు. రూ.రెండు లక్షలు ఇస్తేనే శవాన్ని చూపిస్తామంటున్నారని శివన్నారాయణ తండ్రి చిన్నఆవులయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కాగా శివన్నారాయణ అకౌంట్‌లో ఉన్న రూ.పది లక్షలు కూడా స్నేహితులు డ్రా చేసుకున్నట్లు ఆయన ఆరోపించారు.

బిడిఎస్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లాలో బిడిఎస్ విద్యార్థి ప్రదీప్ (20) ఆత్మహత్య చేసుకున్నారు. తాను ఉంటున్న హాస్టల్‌లోని ఐదవ అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపురం జిల్లాకు చెందిన ప్రదీప్ నెల్లూరులోని నారాయణ దంత వైద్య కళాశాలలో బిడిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్నారు. అదే కళాశాలలో వైద్యవిద్యనభ్యసిస్తున్న రాహుల్‌తో ప్రదీప్‌కు స్నేహం ఉంది. ఇటీవల మిత్రుల మధ్య విభేదాలు రావడంతో ప్రదీప్‌ను రాహుల్ పక్కన పెట్టారు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన ప్రదీప్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

శ్రీవారి సేవలో నటి జాన్వీ కపూర్

ప్రజాశక్తి- తిరుమల

తన తల్లి శ్రీదేవి 61వ జయంతి ఈ సందర్భంగా సినీ నటి జాన్వీకపూర్ తిరుమల శ్రీవారిని మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా ఆమె మెట్ల మార్గంలో అలిపిరి చేరుకున్నారు. అక్కడ నుంచి ఆమె స్నేహితుడు శిఖర్ పహారియాతో కలిసి ఉదయం విఐపి విరామ దర్శన సమయంలో శ్రీవారిసేవలో పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న జాన్వీకి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

కులగణనపై గ్రామ స్థాయిలో పోరాటాలు

- ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కులగణనపై గ్రామస్థాయిలో పోరాటాలు చేస్తామని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల అన్నారు. మంగళవారం నాడిక్కడ ఆమె మీడియాతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలోకి ప్రధాని మోడీ అవినీతిని తీసుకెళ్లేలా కార్యాచరణ ఉండబోతుందని అన్నారు. పార్లమెంటు సమావేశాల్లో జరిగిన పరిణామాలపై చర్చ జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల్లోకి ఏ అంశాలపై వెళ్లాలనేదానిపై అందరి అభిప్రాయాలు తీసుకున్నారని తెలిపారు. కులగణన అంశంపై పార్లమెంటులో కాంగ్రెస్ లేవనెత్తిందని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని బిజెపి గౌరవించడం లేదని, వక్ఫ్ చట్ట సవరణతో మైనార్టీల మనోభావాలను దెబ్బతీసేలా చర్యలు తీసుకుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో రాజ్యాంగ వ్యతిరేకంగా బిజెపి వ్యవహరిస్తున్న తీరుపై పోరాటం చేస్తామన్నారు. సెబీ, అదానీ అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చిందని అన్నారు. సెబీని తన గుప్పెట్లో పెట్టుకుని అదానీని కాపాడుతున్నారని విమర్శించారు. అవినీతి రహిత పాలన అంటూ బిజెపి గొప్పలు చెప్తుందని, కానీ అదానీ, మోడీ అవినీతిని రాహుల్ గాంధీ ఎప్పుడో ఎండగట్టారని తెలిపారు. అదానీ, మోడీ గ్రూప్, అదానీ.. మోడీ బినామీ అని ధ్వజమెత్తారు. అదానీని కాపాడే విషయంలో మోడీ చేస్తున్న ప్రయత్నాలను ఎండగడతామని అన్నారు.

రాజరిక చిహ్నాలు ప్రజల జీవితాల్లోకి రాకూడదు

- రామన్ మెగసెసే అవార్డు గ్రహీత బెజవాడ విల్సన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సదస్సులో మాట్లాడుతున్న బెజవాడ విల్సన్

ప్రజాస్వామ్య దేశంలో సింగోల్ వంటి రాజరిక చిహ్నాలు ప్రజల జీవితాల్లోకి ప్రవేశించకూడదని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, సఫాయి కర్మచారీ ఆందోళన్ నేత బెజవాడ విల్సన్ అన్నారు. భారత పార్లమెంటులో రాజదండం స్థానంలో రాజ్యాంగం ప్రతిష్టించాలని డిమాండ్ చేస్తూ డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యాన మంగళవారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ఆయన మాట్లాడారు. చేస్తున్న తప్పులను ఎత్తి చూపుతున్న వారిని నోరునొక్కే విధంగా పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్నవారికి స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని తెలిపారు. పార్లమెంటులో ఏది చేయకూడదో అది చేస్తూ బయట పార్లమెంటుకు మొక్కుతున్నారని విమర్శించారు. మోడీ యాదృచ్ఛికంగా ఏదీ చేయరని, ప్రతిదాని వెనుక ఏదో ఒక వ్యూహం ఉంటుందని అన్నారు. అమెరికా అధ్యక్షులు ఢిల్లీ రాకుండా అహ్మదాబాద్ వెళ్లారని, అక్కడ వ్యాపార లావాదేవీలు పూర్తి చేసుకుని ఢిల్లీ వచ్చారని గుర్తుచేసారు. ఈ ఏడాది మార్చి నుండి జులై వరకూ సెప్టిక్ ట్యాంకుల్లో నెట్టబడి 43 మంది చంపబడ్డారని తెలిపారు. 1993లోనే మలమూత్రాలు తీయకూడదనే చట్టం వచ్చిందని, ఈ చట్టానికి సంబంధించి నేటికి ఒక్క కేసు కూడా నమోదు కాలేదని పేర్కొన్నారు. మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయిన వారి లెక్కలు ప్రభుత్వం వద్ద లేవని తెలిపారు. సూర్య మండలం, చంద్ర మండలాలకు వెళ్లే ఉపగ్రహాలను తయారు చేస్తున్నారు గానీ, మ్యాన్‌హోల్స్‌ను బాగుచేసే యంత్రాలను కనిపెట్టడం లేదని అన్నారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధ్యక్ష తరహా పాలన తెచ్చేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. ఈ కుట్రను బిజెపిని బలపరిచేవారు కూడా వ్యతిరేకించాలని కోరారు. మధ్య యుగాల నాటి ఆచార, వ్యవహారాలను ప్రజలపై రుద్దాలని మోడీ ప్రయత్నిస్తున్నారని చెప్పారు. నియంతృత్వ విధానాలతో దేశంలో ఒక ఉన్మాద తరహా వ్యవస్థను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. రాజ్యం మత విశ్వాసాల పైన, ఆర్థిక వ్యవహారాలు కార్పొరేట్ల చేతుల్లో ఉండాలనే విధంగా మోడీ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో ముఖ్యమైన మంత్రి పదవులన్నీ బిజెపి వద్దే ఉన్నాయని వివరించారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టి అధికారం చేజిక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం అందరం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎపిసిసి సభ్యులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం ఇచ్చే సందర్భంలో జవహర్‌లాల్ నెహ్రూకు ఇచ్చిన రాజదండాన్ని పక్కన పెట్టారని తెలిపారు. వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకునేందుకు చేస్తున్న కుట్రలనూ తిప్పి కొట్టాలని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం, సక్రమంగా అమలు జరిపించుకోవడం ప్రజల బాధ్యత అని తెలిపారు. డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడారు. ఈ సదస్సులో నాయకులు ఆవుల శేఖర్, మునీర్ అహ్మద్, కొరివి వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాటకీయ పరిణామాల మధ్య ఢిల్లీకి మధుర పీఠాధిపతి

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో, శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నుంచి చెన్నై ఎయిర్ పోర్ట్‌కు శ్రీగురు శరానందజీ మహారాజ్ తీసుకెళ్తున్న పోలీసులు

ప్రత్యక్షమైన మధుర శ్రీ ఉదాసిన్ కర్షిణి ఆశ్రమ పీఠాధిపతి శ్రీగురు శరానందజీ మహారాజ్ నాటకీయ పరిణామాల మధ్య తిరిగి ఢిల్లీకి చేరుకున్నారు. శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమంలో ఓ సామాన్యుడిలా సేద తీరుతున్న స్వామీజీని కేంద్ర నిఘావర్గాల సమాచారం మేరకు సోమవారం సాయంత్రం వన్‌టౌన్ పోలీసులు గుర్తించారు. అనంతరం ముక్కంటి దర్శనం చేయించి ఆయనను ఢిల్లీ నుంచి వచ్చిన శిష్యగణంతోపాటు చెన్నై గుండా ఆశ్రమానికి తరలించారు. శ్రీ ఉదాసిన్ కర్షిణి ఆశ్రమ పీఠాధిపతి శ్రీగురు శరానందజీ మహారాజ్‌కు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని సమాచారం. టిబెట్ దలైలామాతో కూడా ఆయన సాన్నిహిత్యం నడిపినట్లు తెలుస్తోంది. ఆశ్రమానికి రూ.వేల కోట్ల ఆస్తులున్నాయి. ఈ నేపథ్యంలో ఆశ్రమంలో తలెత్తిన ఆర్థిక లావాదేవీల అంశంలో పీఠాధిపతి శ్రీగురు శరానందజీ మహారాజ్ మనస్తాపానికి గురై కొన్నాళ్ల క్రితం అక్కడి నుంచి అదృశ్యమయ్యారు. దీంతో, ఆశ్రమ నిర్వాహకులు, ఆయన శిష్యులు కేంద్రంలోని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నాయకుల సహకారంతో కేంద్ర నిఘావర్గాల ద్వారా స్వామీజీ ఆచూకీ తెలుసుకొనే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లాలో ఆయన ఉన్నట్లు సమాచారం అందుకున్నారు. రెండ్రోజుల క్రితం ఆయన తిరుమల శ్రీవారిని సాధారణ భక్తుడిలా దర్శించుకున్నట్లు నిఘా వర్గాలకు తెలిసింది. అక్కడ నుంచి శ్రీకాళహస్తికి వచ్చినట్లు కూడా సమాచారం అందింది. ఈ మేరకు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో ఢిల్లీ నుంచి ఆశ్రమ ఉద్యోగులు, శిష్యులు సోమవారం హుటాహుటిన శ్రీకాళహస్తి చేరుకుని స్వామీజీ సేదతీరుతున్న శుకబ్రహ్మాశ్రమానికి వన్‌టౌన్ పోలీసుల సాయంతో వచ్చారు. డిఎస్‌పి ఉమామహేశ్వరరెడ్డి, తిరుపతి స్పెషల్ బ్రాంచి సిఐ విశ్వనాథ్ చౌదరి, పట్టణ సిఐ గోపీలు స్వామీజీని పరామర్శించి ఆయన ఢిల్లీ వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. శ్రీగురు శరానంద్‌జీ మహారాజ్ తాను వారణాసిలోని బెనారస్ యూనివర్సిటీలో విద్య అభ్యసించే సమయంలో ఉన్న సాన్నిత్యం కారణంగా ఇక్కడికి వచ్చినట్లు శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి స్వరూపానందగిరి స్వామి తెలపడం గమనార్హం.

ఆందోళన చేస్తున్న వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

కెజి బేసిన్ నుంచి రాష్ట్రానికి వాటా ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - అనకాపల్లి

కృష్ణా - గోదావరి బేసిన్‌లోని చమురు, సహజ వాయువులపై వస్తున్న ఆదాయం నుంచి రాష్ట్రానికి రావాల్సిన 50 శాతం వాటాను విధిగా ఇవ్వాల్సిందేనని, అక్కడ పన్ను విధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉండాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అనకాపల్లి పట్టణంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. తొలుత అనకాపల్లిలోని శ్రామిక సదన్ నుంచి చోడవరం బస్‌స్టాప్ మీదుగా నెహ్రూ చౌక్ అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఆర్టికల్ 246 కింద గనులు, క్వారీలను కలిగి ఉన్న భూములపై పన్ను విధించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉందన్నారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు జులై 25న చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని, దాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు అర్.శంకరరావు మాట్లాడుతూ కెజి బేసిన్‌కు మూలకేంద్రమైన మన రాష్ట్రం గురించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మాట్లాడకపోవడం దారుణమన్నారు. సిపిఐ జిల్లా నాయకులు రాజాన దొరబాబు మాట్లాడుతూ సహజ వనరులను దేశ సంక్షేమానికి ఉపయోగిస్తే ఎలాంటి అభ్యంతరమూ లేదని, కానీ నేడు అలా జరగడం లేదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఐఆర్.గంగాధర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో సహజ వనరులు బయటపడినా దానిని మోడీ, అమిత్ షా జోడి అదానీ, అంబానీలకే అప్పగిస్తోందని విమర్శించారు. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అండతో సహజ వనరులను రిలయన్స్ లాంటి కార్పొరేట్ కంపెనీలు కొల్లగొడుతున్నాయని అన్నారు.

ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో సేవలు

- ఎవి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఫ్లోరెన్స్ నైటింగేల్ కు నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సింగ్ వ్యవస్థలో వున్న ప్రతిఒక్కరూ ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సస్ యూనియన్, ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సస్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు పేర్కొన్నారు. విజయవాడలో ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సస్ యూనియన్ రాష్ట్ర సదస్సు మంగళవారం జరిగింది. ఫ్లోరెన్స్ నైటింగేల్ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించారు. యూనియన్ నాయకులు ఎన్ శిరీష అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు వేల మంది నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్నారని అన్నారు. ఒక్కొక్కరు సగటున పదేళ్లకు పైగా విధులు నిర్వహిస్తున్నా.. వేతనాల విషయంలో వివక్ష చూపడం తగదన్నారు. రెగ్యులర్, కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులతో సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్యారోగ్యశాఖలో ఇటీవల కాలంలో జాయిన్ అయిన వారికి రూ.39 వేల వేతనాన్ని చెల్లిస్తూ.. నేషనల్ హెల్త్ మిషన్‌లో గత 15, 16 ఏళ్లుగా పనిచేస్తున్న వారికి కేవలం రూ.27 వేలు ఇవ్వడం సరైంది కాదన్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌లోని ఇతర అన్ని కేడర్లలో ఇదే వివక్ష కొనసాగుతోందన్నారు. ఒకే పనికి ఒకే వేతనం వుండాలని డిమాండ్ చేశారు. రెగ్యులరైజేషన్ విషయంలోనూ గత ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎం స్టాఫ్ నర్సులను రెగ్యులరైజ్ చెయ్యకుండా అన్యాయం చేసిందన్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌లోని ఉద్యోగులందరికీ మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో నాయకులు జి దయామణి, ఎమ్ జీవనానంద్, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

వాస్తవ సాగుదారులతోనే ఇ-క్రాప్

- ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో


వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న హరిబాబు, కృష్ణయ్య

అన్ని రకాల భూములను సాగు చేస్తున్న వాస్తవ సాగుదారులతోనే ఇ-క్రాప్ చేయాలని ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. అలాగే దేవాదాయ భూముల్లో చాలా ప్రాంతాల్లో సబ్ లీజులు వున్నాయని, సబ్ లీజుదారులతో ఇ-క్రాప్ చేయాలని కోరింది. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్‌కు ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి కృష్ణయ్య మంగళవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో 80 శాతం భూమిని కౌలురైతులే సాగుచేస్తున్నారని తెలిపారు. పంటలకు సంబంధించి ఎలాంటి పథకాలు వచ్చినా నేరుగా సాగుచేయని భూ యజమానులకే పోతున్నాయని వివరించారు. అలాగే చాలా ప్రాంతాల్లో దేవాదాయ భూములను వేలంలో పెత్తందారులు చేజిక్కించుకుని ఎక్కువ కౌలుకు సబ్ లీజులకు ఇస్తున్నారని తెలిపారు. ఈ అంశంపైనా దృష్టి సారించి సబ్ లీజ్‌లో వున్న వారికి న్యాయం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ, వాగు, వంక, బంజరు భూముల్లో సాగుచేసుకుంటున్న పేదలను గుర్తించి వారికి కూడా రైతులకు అందించే పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వర్షాభావం, అతి వృష్టి వచ్చినపుడు కౌలు రైతు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వివరించారు.

16 నుంచి సిఐటియు రాష్ట్ర కౌన్సిల్

మూడురోజులపాటు నెల్లూరులో నిర్వహణ

ప్రజాశక్తి-నెల్లూరు

ఈ నెల 16 నుంచి మూడ్రోజులపాటు సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నెల్లూరులో జరగనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిప్పిరెడ్డి ప్రసాద్, కె.అజయ్ కుమార్ తెలిపారు. నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఈ వివరాలు వెల్లడించారు. సమావేశాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని 16 సాయంత్రం నాలుగు గంటలకు ఎబిఎం కాంపౌండ్ నుంచి నర్తకి సెంటర్ వరకు మహాప్రదర్శన, అనంతరం నర్తకి సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలో సిఐటియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ హేమలత, సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తోన్న కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమావేశాల్లో చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకోనున్నట్లు తెలిపారు. చిరుద్యోగులపై టిడిపి కూటమి ప్రభుత్వం తమ ప్రతాపాన్ని చూపిస్తోందని, బలవంతపు రాజీనామాలతో రాజకీయ వేధింపులకు పాల్పడడం సబబు కాదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని టిడిపి నాయకులు, మంత్రి లోకేష్ ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం రు.27 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర అంశాలపై ఈ కౌన్సిల్ సమావేశంలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నామన్నారు. మహా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి కే. పెంచల నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి గోపాల్, కార్యదర్శి జి. నాగేశ్వరరావు, జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు ఎం. రాజా తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు కార్యాచరణ

- ఉపాధి అవకాశాలు, సంపద సృష్టి కేంద్రాలుగా పోర్టులు
- పరిశ్రమలు, ఎంఎస్‌ఎఇలపై సిఎం సమీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



రాష్ట్రంలో ఆహారశుద్ధి, ఆక్వా, ఉద్యానవన రంగాలతోపాటు ఖనిజాధారిత పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి పార్కుల ఏర్పాటుకు తగిన కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న పారిశ్రామికాభివృద్ధి పార్కుల్లో ఎన్ని అభివృద్ధి చేశారు, ఇంకా అభివృద్ధి చేసేందుకు అవకాశాలున్న వాటిపై పరిశీలన చేయాలన్నారు. ఓడరేవులు, ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధికి సంబంధించి పరిశ్రమలశాఖ, ఎంఎస్‌ఎంఇ శాఖలపై సచివాలయంలో అధికారులతో సిఎం చంద్రబాబు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని ఏరియా ఆధారిత ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న పారిశ్రామికాభివృద్ధి పార్కులు, కొత్తగా ఏర్పాటు కానున్న ఓడరేవులపై సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. పార్కుల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. ఒక్కొక్క ఇండస్ట్రియల్ పార్కు కనీసం 100 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 100 పార్కులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 53 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన విజయవాడ మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్కును పునరుద్ధరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పిపిపి విధానంలో ఇంటిగ్రేటెడ్ ఓడరేవుల అభివృద్ధికి తగిన మాస్టర్ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. మరిన్ని పోర్టుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. లాజిస్టిక్ పరమైన రోడ్లు, రైల్ కనెక్టివిటీతో ఇంటిగ్రేటెడ్ ఓడరేవుల నిర్మాణం జరిగినప్పుడే ఎగుమతి ఖర్చులు తగ్గి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలశాఖ మంత్రి టిజి భరత్, ఎంఎస్‌ఎంఇ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేశ్ కుమార్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్, ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, పరిశ్రమలశాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్, ఎపిఐఐసి ఎమ్‌డి అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.300 కోట్లతో పర్యాటకం అభివృద్ధి

రూ.300 కోట్లతో శ్రీశైలం, రాజమండ్రి, సూర్యలంకను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పర్యాటకశాఖపై రాష్ట్ర సచివాలయంలో సిఎం సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2014 నుంచి 19 వరకు తలపెట్టిన టూరిజం ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని ఆదేశించారు. శ్రీశైలంలో టెంపుల్, వాటర్, అటవీ టూరిజాన్ని ప్రోత్సహించాలన్నారు. గండికోట, విశాఖ ఏజెన్సీలనూ పర్యాటకంగా తీర్చిదిద్దాలన్నారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి నివాసం కోసం రుషికొండపై రూ.500 కోట్లతో చేపట్టిన ప్యాలెస్‌ను ఏం చేయాలనే అంశంపై ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

పెండింగ్ సమస్యలు పరిష్కరించాల్సిందే

- ఉక్కు కాంట్రాక్టు కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం భారీ ధర్నా జరిగింది. తొలుత స్టీల్‌ప్లాంట్ మెయిన్ గేటు ప్రధాన రహదారిపై వేలాది మంది కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం స్టీల్‌ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్ వద్ద ఆందోళన కొనసాగించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చిత్తశుద్ధితో కృషి చేయాలని, కర్మాగారానికి ప్రభుత్వం సరిపడా ముడిసరుకు, నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకూ ఆలస్యంగా చెల్లిస్తూ వస్తున్న జీతాలను సకాలంలోనే చెల్లించాలని నినదించారు. ప్రతి నెలా ఏడో తేదీ లోపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇఎస్‌ఐ లేని కార్మికులకు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యమే వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎన్‌జెసిఎస్‌లో పెంచిన రూ.1200ను వెంటనే కార్మికులకు చెల్లించాలని, ఉక్కు నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణలో భాగంగా కార్మికులపై చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి అందరూ ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను తగ్గించాలనే ప్రతిపాదనను వెంటనే ఉక్కు యాజమాన్యం విరమించుకోవాలని, లేకుంటే ఈ పోరాటం మరింత ఉగ్రరూపం దాలుస్తుందని హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్, ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ... స్టీల్‌ప్లాంట్‌కు సకాలంలో ముడిసరుకు రాకుండా అడ్డుకుంటూ కర్మాగారాన్ని నష్టాల్లోకి నెట్టాలని కేంద్రం చూస్తోందన్నారు. సొంత గనులు కేటాయించి, ముడి సరుకును సకాలంలో అందించేలా చేస్తే లాభాల పంట పండించడానికి కార్మికులు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే అవకాశం స్టీల్‌ప్లాంట్‌లో ఉన్నప్పటికీ ప్రయివేటీకరణ చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెడదామన్న దుర్మార్గపు ఆలోచనలతో చేస్తున్న కుట్రలను మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు, నాయకులు నమ్మి రమణ, వివి.రమణ. బి.కన్నబాబు, యు.సోమేష్, పి.మసేను, శశిభూషణ్. ఒవి.రావు. కె.సత్యవతి పాల్గొన్నారు.

త్వరలో వైసిపి 11 మంది ఎమ్మెల్యేలు జారిపోతారు

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

త్వరలో వైసిపికి ఉన్న 11 మంది ఎమ్మెల్యేలు జారిపోతారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం సువర్ణ అక్షరాలుగా నిలిచిపోతుందని, టూరిజానికి ఎక్కువ అవకాశాలున్న రాష్ట్రం ఎపి అని అన్నారు. మంగళవారం నాడిక్కడ మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర టూరిజం కార్యదర్శిని కలిసి మంగనపూడి బీచ్‌ను స్వదేశీ దర్శనం కింద చేర్చి అభివృద్ధి చేయాలని కోరినట్లు చెప్పారు. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, బ్యూరో ఆఫ్ మైన్స్ కార్యాలయాలు రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. త్వరలో వాటికి కావాల్సిన స్థలం కేటాయిస్తామన్నారు. గత ప్రభుత్వం అన్ని వనరులనూ మింగేసిందని ఆరోపించారు. గతంలో ఉన్న రికార్డ్స్ బయటకు వస్తాయని, వాటిని తగలబెట్టారని దుయ్యబట్టారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని చెప్పిన మాజీ మంత్రి జోగి రమేష్ భూములు లాక్కొని, తమ కుటుంబ సభ్యుల పేరిట సర్వే నెంబర్లను మార్చి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని విమర్శించారు. ప్రజలు జోగి రమేష్, కొడాలి నాని వంటి వారిని సహించరని, అందరికీ బటన్ నొక్కి బుద్ధి చెప్పారని దుయ్యబట్టారు. జోగి రమేష్ వంటి తిమింగలాలు ఇంకా ఉన్నాయని, వారిపైనా చర్యలు తీసుకుంటామని అన్నారు. జగన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు.

పర్యాటక కేంద్రంగా పవిత్ర సంగమం : గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృష్ణా, గోదావరి పవిత్ర సంగమాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి తెలిపారు. ఆ ప్రాంతంలో 50 ఎకరాల భూమిని సేకరించి ఒక ఆలయాన్ని నిర్మిస్తామన్నారు. ఫెర్రీ ప్రాంతాన్ని మంత్రుల కమిటీ మంగళవారం సందర్శించింది.

అనంతరం మంత్రులు మాట్లాడుతూ.. నదికి అవతల వైపున ఉన్న లంక భూములనూ సేకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రకాశం బ్యారేజీ నుంచి పవిత్ర సంగమం వరకు బోటు షికారు, స్పీడ్ బోటు వంటి ఏర్పాట్లు చేస్తామన్నారు. అలాగే దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం అధికారులు, ఇరిగేషన్, సిఆర్‌డిఎ, ఆర్అండ్‌బి, ట్రాన్స్‌కో, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనరు సత్యనారాయణ, జాయింట్ కలెక్టరు నిధిమీనా, తిరువూరు ఆర్‌డిఒ మాధవి, దేవాదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనరు చంద్రశేఖర్ ఆజాద్, ఆలయ ఇఒ కెఎస్ రామారావు పాల్గొన్నారు.

AUTHUM
అథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 707, రాజేంద్ర సెంటర్, ఫ్రీ ప్రెస్ జర్నల్ రోడ్డు, నారీమణ్ పాయింట్, ముంబై-400 021.
శాఖ కార్యాలయం : 6-3-248/బి/1, ధృవ ఆర్కెడ్, 3వ అంతస్తు, రోడ్డు నం.1, నవీన్ నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034.

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, యొక్క రూల్ 8(2) ప్రకారం) స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన అథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఎన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్("ఎఐఐఎల్") (తేది : 10.05.2024 ఎఐఐఎల్ వైడ్ ఎన్‌సిఎల్‌టి ఉత్తర్వుకు రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ఆర్‌సిఎఫ్ఎల్") నుండి రుణ వ్యాపారం యొక్క విభజనను అనుసరించి రిజల్టింగ్ కంపెనీ) యొక్క ఆధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క (రూల్ 3) తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ పేర్కొన్న నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని దానిపై వడ్డీతో తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.
రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారు స్వాధీనపరచుకోవడమైనది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు అథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ("ఎఐఐఎల్") కు మొత్తాన్ని దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను ఆహ్వానించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతల పేరు లోన్ ఎకౌంట్ నం.	డిమాండ్ నోటీసుల తేది	స్వాధీనతా తేది/ స్వాధీనతా స్థితి	డిమాండ్ నోటీసులోని మొత్తం (రూ.)
1.	1. జెవిఆర్ ఆక్వా ఫీడ్స్ అండ్ నీడ్స్, 2. జయమంగల వీరాజు, 3. జయమంగళ లక్ష్మి, లోన్ ఎకౌంట్ నం.: RLELVIJ000409027	13-09-2022	09-08-2024 లాంఛనప్రాయ స్వాధీనత	08/09/2022 నాటికి రూ.30,81,676/- (ముప్పై లక్షల ఎనభై ఒక్క వేల ఆరు వందల డెభై ఆరు రూపాయలు మాత్రమే)

ఆస్తి వివరణ : కృష్ణాజిల్లా, ఎస్.ఆర్.ఓ. మండవల్లి, మండవల్లి మండలం-521333, దయ్యంపాడు గ్రామం, చింతపాడు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నం.2/2ఎలో ది ఎ ఓల్డ్ పేరు మరియు శైలిక్రింద స్థాపించబడిన ఆ మిల్లు, ఆర్.సి.సి. రూఫ్డ్ భవననిర్మాణ పరిధి 484.0 చ.గ.లు. లేదా 404.68 చ.మీ.లు. నివాస డో.నం.3-35 ఉన్న హద్దులు: తూర్పు : జయమంగళ నాగార్జున మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం : రోడ్డు వైపు పంట బోడె, పడమర : బలె ఏడుకొండలు మిగిలిన ఆస్తి, ఉత్తరం : బలె ఏడుకొండలు మిగిలిన ఆస్తి.

తేది: 14.08.2024 ప్రదేశం: దయ్యంపాడు
అధీకృత అధికారి, అథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

MOTILAL OSWAL HOME LOANS
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్, పారెల్ ఎస్‌టి డిపోట్ ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400 025. సిఎస్ : 8291889898
వెబ్‌సైట్ : www.motilaloswalhf.com, ఇ మెయిల్: hfquery@motilaloswal.com

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి/ల కొరకు)
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)

ఏదైతే దిగువసంతకందారుడైన మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు యొక్క రసీదు తేది నుండి 60 రోజులలోగా పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీత/లు పిలుస్తూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. రుణగ్రహీత/లు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనం చేసుకోవడమైంది.

క్ర. సం	లోన్ ఒప్పందం నం./రుణగ్రహీత/ సహ రుణగ్రహీత/హామీదారుని పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి	స్వాధీనం చేసుకున్న తేది	స్థిరాస్తి వివరణ
1.	LXMOVIJAYW5223-240685031 మమతా బత్తుల మరియు ప్రసాద్ బాబు పడార్తి	09-05-2024 for Rs. 2598127/-	08-08-2024	డో.నం.17-23-75, వంగర సుందరరావు వీధి, మున్సిపల్ వార్డు నం.16, ప్రస్తుత వార్డు నం.48, రెవెన్యూ వార్డు నం.8, బ్లాక్ నం.14, ఎన్.టి.ఎస్.నం.441, పాత మూల్యాంకనం నం.12769, కొత్త మూల్యాంకనం నం.104671, ప్రస్తుత మూల్యాంకనం నం.1073043072, పెజ్జోనిపేట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ హర్టుపేట, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520003.

ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని పేర్కొనడమైనది.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను ఆహ్వానించడమైనది.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 14.08.2024

సం/-
అధీకృత అధికారి,
(మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్)

* అనువాదంలో వ్యత్యాసం ఉన్నట్లయితే, ఇంగ్లీష్ వర్షన్‌ను పరిగణించగలరు.

బహిరంగ ప్రకటన

ICICI Home Finance
రిజిస్టర్డు ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051.
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్ల రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400059.
బ్రాంచి చిరునామా: 54-20-1బి, యూనిట్ నం.4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాశ్ స్పైర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డు నం.2, విజయవాడ, ఆం.ప్ర.-520007.

దిగువ రుణగ్రహీతలు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి") నుండి పొందిన రుణ సదుపాయంలో అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందుట ద్వారా వారి ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. వారి గతంలో తెలిసిన చిరునామా పై సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసు జారీచేయబడినది. అయితే, వారికి బట్వాడా కానందున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ (రుణ ఖాతా నంబరు) & చిరునామా	స్వాధీనంచేసుకున్న సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	పంపిన నోటీసు తేది/ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	గోపాలపురపు త్రినాధచారి (రుణగ్రహీత), గోపాలపురపు కావ్య (సహ-రుణగ్రహీత), ఇ.నం.10-119, శ్యామలాంబ టెమ్ వీధి, కైకలూరు, ఆం.ప్ర.-521333 / ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు 00001567575.	కొల్లిపార గ్రామపంచాయతి, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. కొల్లిపార 824-21, గుంటూరు, ఆం.ప్ర.-522303 వద్ద 90చ.గ.లు లేదా 75.24చ.మీ.ల విస్తీర్ణపు ల్యాండ్, 8-134, బ్లాక్ నం.8, అసెస్మెంట్ నం.1095, గ్రౌండ్ ఫ్లోర్‌లో 400చ.అ.ల ప్లింత్ ఏరియా, మొదటి అంతస్తులో 400చ.అ.ల ప్లింత్ ఏరియాతో డోర్ నం.824-21 కలిగియున్న ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: సగ్గుల శ్రీకాంత్ యొక్క ఉమ్మడి గోడ, దక్షిణం: పంచాయతీ బజారు, తూర్పు: ఉమ్మడి బాట, పడమర: కల్లం రవి ఆస్తి.	20-07-2024 Rs. 23,06,666/-	09/07/2024
2.	గోపాలపురపు త్రినాధచారి (రుణగ్రహీత), గోపాలపురపు కావ్య (సహ-రుణగ్రహీత), ఇ.నం.10-119, శ్యామలాంబ టెమ్ వీధి, కైకలూరు, ఆం.ప్ర.-521333 / ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు 00001567581.	కొల్లిపార గ్రామపంచాయతి, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. కొల్లిపార 824-21, గుంటూరు, ఆం.ప్ర.-522303 వద్ద 90చ.గ.లు లేదా 75.24చ.మీ.ల విస్తీర్ణపు ల్యాండ్, 8-134, బ్లాక్ నం.8, అసెస్మెంట్ నం.1095, గ్రౌండ్ ఫ్లోర్‌లో 400చ.అ.ల ప్లింత్ ఏరియా, మొదటి అంతస్తులో 400చ.అ.ల ప్లింత్ ఏరియాతో డోర్ నం.824-21 కలిగియున్న ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: సగ్గుల శ్రీకాంత్ యొక్క ఉమ్మడి గోడ, దక్షిణం: పంచాయతీ బజారు, తూర్పు: ఉమ్మడి బాట, పడమర: కల్లం రవి ఆస్తి.	20-07-2024 Rs. 81,877/-	09/07/2024
3.	వుటుకూరి పార్థసారథి (రుణగ్రహీత), వుటుకూరి లక్ష్మీకుమారి (సహ-రుణగ్రహీత), పవన్ కుమార్ వుటుకూరి (సహ-రుణగ్రహీత), 13-99/1, అరండల్‌పేట్, పామరు, విజయవాడ, ఆం.ప్ర.-521157 / ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు 00001515456.	రుద్రవరం శివారు, రుద్రవరం గ్రామపంచాయతి, మచిలీపట్నం మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521330, రుద్రవరం 7 మచిలీపట్నం, ఆం.ప్ర. -521331 వద్దగల 193.6చ.గ.లు లేదా 161.87చ.మీ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నం.7, అసెస్మెంట్ నం.393, డోర్ నం.2-363గల ఆర్‌సిసి& ఎసిసి రూఫ్డ్ ఇల్లు మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: పులివర్తి నాగేశ్వర రావు ఆస్తి, దక్షిణం: పంచాయత్ రోడ్డు, తూర్పు: పంచాయత్ రోడ్డు, పడమర: రాయవరపు కృష్ణా రావు ఆస్తి.	20-07-2024 Rs. 12,49,945/-	09/07/2024
4.	వుటుకూరి పార్థసారథి (రుణగ్రహీత), వుటుకూరి లక్ష్మీకుమారి (సహ-రుణగ్రహీత), పవన్ కుమార్ వుటుకూరి (సహ-రుణగ్రహీత), 13-99/1, అరండల్‌పేట్, పామరు, విజయవాడ, ఆం.ప్ర.-521157 / ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు 00001515808.	రుద్రవరం శివారు, రుద్రవరం గ్రామపంచాయతి, మచిలీపట్నం మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521330, రుద్రవరం 7 మచిలీపట్నం, ఆం.ప్ర. -521331 వద్దగల 193.6చ.గ.లు లేదా 161.87చ.మీ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నం.7, అసెస్మెంట్ నం.393, డోర్ నం.2-363గల ఆర్‌సిసి& ఎసిసి రూఫ్డ్ ఇల్లు మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: పులివర్తి నాగేశ్వర రావు ఆస్తి, దక్షిణం: పంచాయత్ రోడ్డు, తూర్పు: పంచాయత్ రోడ్డు, పడమర: రాయవరపు కృష్ణా రావు ఆస్తి.	20-07-2024 Rs. 77,217.5/-	09/07/2024

నోటీసుకు ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా) ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయిని తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.

తేది: ఆగస్టు 14, 2024, ప్రదేశం: గుంటూరు, మచిలీపట్నం.
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

IKF Finance Limited

Regd. Off.: #40-1-144, Corporate Centre, M.G. Road, VIJAYAWADA – 520 010
Phone: 91-866-2474644/2474633 **Fax**: 91-866-2485755
Email: ikffinance@gmail.com **Website**: ikffinance.com **CIN**: U65992AP1991PLC012736

Statement of Unaudited Standalone Financial Results for the Quarter Ended June 30, 2024
(Regulation 52(8), read with regulation 52(4) of the SEBI (LODR) Regulations 2015)

Rs. in Lacs

Sl No	Particulars	Quarter Ended June 30, 2024 (Unaudited)	Quarter Ended June 30, 2023 (Unaudited)	Year Ended March31, 2024 (Audited)
1	Total Income from Operations	13200.96	8866.81	43422.54
2	Net Profit/ (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items#)	2,520.07	1,659.66	10,337.63
3	Net Profit/ (Loss) for the period before tax (after Exceptional and/ or Extraordinary items#)	2,520.07	1,659.66	10,337.63
4	Net Profit/ (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items#)	1,888.51	1,232.95	7,697.44
5	Total Comprehensive Income for the period [Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	1,895.99	1,225.16	7,694.18
6	Paid up Equity Share Capital	7015.65	6457.51	7015.65
7	Reserves (excluding Revaluation Reserve)	82946.40	63359.79	81050.41
8	Securities Premium Account	45454.27	34233.20	45454.27
9	Net worth	89,962.05	69,817.30	88,066.06
10	Paid up Debt Capital/Outstanding Debt	285863.71	189921.43	273290.99
11	Outstanding Redeemable Preference Shares	NIL	NIL	NIL
12	Debt Equity Ratio	3.18	2.72	3.10
13	Earnings Per Share (of Rs./-each) (for continuing and discontinued operations)			
	1.Basic:	2.69	1.91	11.32
	2.Diluted:	2.69	1.91	11.32
14	Capital Redemption Reserve	Not Applicable	Not Applicable	Not Applicable
15	Debenture Redemption Reserve	Not Applicable	Not Applicable	Not Applicable
16	Debt Service Coverage Ratio	Not Applicable	Not Applicable	Not Applicable
17	Interest Service Coverage Ratio	Not Applicable	Not Applicable	Not Applicable

Note
a) The above is an extract of the detailed format of quarterly/ annual financial results filed with the Stock Exchange(s) under regulation 52 of the Listing Regulations. The full format of the quarterly/ annual financial results is available on the websites of the Stock Exchange(s) and the listed entity www.bseindia.com and www.ikffinance.com
b) For the other line items referred in regulation 52(4) of the Listing Regulations, pertinent disclosures have been made to the Stock Exchange(s) (BSE Ltd) and can be accessed on the URL www.bseindia.com
c) The impact on net profit/ loss, total comprehensive income or any other relevant financial item(s) due to change(s) in accounting policies shall be disclosed by means of a footnote.

Place : Hyderabad
Date : August 13, 2024

For and on behalf of the Board of Directors
Vasumathi Devi Koganti
Managing Director

విద్యారంగం అస్తవ్యస్తం

- **మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ఐదేళ్ల కాలంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యున్నత స్థాయిలో తీర్చిదిద్దితే టిడిపి ప్రభుత్వం వచ్చాక అస్తవ్యస్తంగా తయారు చేస్తోందని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా జాతీయ విద్యా విధానాన్ని వైసిపి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందన్నారు. విద్యారంగాన్ని మార్చేస్తామని కూటమి చెబుతోందంటే ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియాన్ని రద్దు చేస్తారా? అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం విద్యారంగంలో తెచ్చిన సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిందని గుర్తు చేశారు. జాతీయ విద్యా విధానానికి కూటమి ప్రభుత్వం వ్యతిరేకమా? అనుకూలమా? చెప్పాలన్నారు. తల్లికి వందనం అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. ఎన్నికలకు ప్రజలను ఓట్ల కోసం భ్రమల్లో వుంచిన సూపర్ సిక్స్ ఇప్పుడు కనిపించడం లేదని పేర్కొన్నారు.

కులాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికావు

- **పూర్తి ఆధారాలతోనే జోగి కుటుంబంపై కేసు**
- **రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు మాజీ మంత్రి జోగి రమేష్ కులాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సచివాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అగ్రిగోల్డ్ భూముల కుంభకోణంలో జోగి రమేష్ కుటుంబం పాత్రపై పూర్తి ఆధారాలున్నాయన్నారు. దాదాపు రూ.5 కోట్లు విలువ చేసే ఆస్తిని ఆయన కుటుంబం కాజేసిందని, దీంతో బాధితుడు ఫిర్యాదు చేయడంతో ప్రారంభమైన విచారణలో జోగి కుటుంబం కుంభకోణానికి పాల్పడినట్లు తేలిందని అన్నారు. జోగి రమేష్ అధికారంలో ఉన్నప్పుడు 14 ఏళ్ల అమర్‌నాథ్‌గౌడ్‌ను చంపేస్తే కులం గుర్తుకు రాలేదా? అని మంత్రి ప్రశ్నించారు. జోగి బిసి కులాల అభ్యున్నతికి చేసింది ఏమీ లేదన్నారు. నేటి సిఎం, ఆ నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇంటిపైకి కత్తులు, కర్రలతో దాడి చేయడానికి జోగి రమేష్ ప్రయత్నించిన విషయాన్ని ఈ సందర్భంగా అనగాని గుర్తు చేశారు. భూ కుంభకోణంపై ఎసిబి కేసు పెట్టిందన్నారు. జోగి రమేష్ భూ దాహానికి ఆయన కుమారుడు ఇరుక్కున్నాడన్నారు. ఇప్పటి వరకు రెడ్‌బుక్ తెరవలేదని, నిజంగా బుక్ తెరిస్తే వైసిపి నేతలెవరూ రాష్ట్రంలో తిరగగలరా? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారమే పరిపాలన సాగిస్తుందని, ప్రతీకార రాజకీయాలను సిఎం చంద్రబాబు ఎప్పుడూ ప్రోత్సహించరన్నారు. బాధితులకు అండగా తమ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు.

9న జిఎస్‌టి కౌన్సిల్ భేటీ

న్యూఢిల్లీ : వచ్చే సెప్టెంబర్ 9న జిఎస్‌టి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలని ఆర్థిక శాఖ నిర్ణయించింది. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 54వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఆయా రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఈ విషయాన్ని జిఎస్‌టి కౌన్సిల్ ట్విట్టర్ (ఎక్స్) ద్వారా వెల్లడించింది. ఈ సమావేశంలో జిఎస్‌టి శ్లాబులపై చర్చించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బీమాపై జిఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఈ దఫా ఆ రంగంపై పన్నులు తగ్గించే అవకాశాలు ఉన్నాయి. ఈ కౌన్సిల్‌లో కేంద్ర ఆర్థిక మంత్రితో పాటు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు.

అక్షిత కాటన్ 1:3 నిష్పత్తి బోనస్ ఇష్యూ

అహ్మాదాబాద్ : అంతర్జాతీయ స్థాయి నాణ్యత కలిగిన పత్తి బేళ్లు, పత్తి విత్తనాలు, పత్తినూలు తయారుచేసే సంస్థల్లో అగ్రగామి అయిన అక్షిత కాటన్ లిమిటెడ్ 1:3 నిష్పత్తిలో బోనస్ ఇష్యూను ప్రతిపాదించింది. రికార్డు తేదీ నాటికి ప్రతి మూడు పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేర్లకు ఒక బోనస్ ఈక్విటీ షేర్ చొప్పున చెల్లించాలని ఆ కంపెనీ బోర్డు యోచించింది. దీనికి వాటాదారుల నుంచి అనుమతి లభించాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో రూ.3.54 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.154.96 కోట్లుగా నమోదయ్యిందని అక్షిత కాటన్ లిమిటెడ్ సిఎండి నితిన్ భాయ్ పటేల్ తెలిపారు.

ప్రజాగ్రహానికి చంద్రబాబు గురికాక తప్పదు : జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అబద్ధపు ప్రచారాలు, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పాలనను ప్రజలు గమనిస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు చేసిన మోసాలకు ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మాడుగుల, అనకాపల్లి, చోడవరం నియోజకవర్గాలకు చెందిన ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఆశ చూపి మోసం చేయడం సిఎం చంద్రబాబుకు అలవాటని అన్నారు. జగనే అధికారంలో ఉండి ఉంటే ఈపాటికే రైతు భరోసా అందేదని, స్కూళ్లకు వెళ్తున్న ప్రతి పిల్లాడి తల్లికీ అమ్మఒడి అందేదని, సున్నావడ్డీ కూడా వచ్చేదని, విద్యాదీవెన కింద ఫీజు రియింబర్స్‌మెంటు, వసతి దీవెన వచ్చేదని ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. అలాగే మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా ఇచ్చేవారమని అన్నారు. ఇంటికే వచ్చి పథకాలు అందించే పరిస్థితి పోయి, మళ్లీ జన్మభూమి కమిటీలు, టిడిపి నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితిని తీసుకొస్తున్నారని విమర్శించారు. రైతులకు ఉచిత బీమా ఇవ్వలేదన్నారు. ఈ రెండు నెలల కాలంలో ఈ ప్రభుత్వం వేసే ప్రతి అడుగులోనూ మోసం కనిపిస్తోందని విమర్శించారు.

IKF Home Finance Limited

Regd. Off.: 40-1-144, 1st Floor, Corporate Centre, M.G. Road, VIJAYAWADA, AP - 520010
CIN: U65922AP2002PLC039417 **Phone:** 866+2474644, 2474633 **Fax:** 0866+2485755
Email: cs@ikfhomefinance.com **Web**: www.ikfhomefinance.com

EXTRACT OF FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2024

(Amount in Lakhs unless otherwise stated)

Sl. No.	Particulars	Quarter Ended 30 Jun 24 (Unaudited)	Quarter Ended 31 Mar 24 (Unaudited)	Quarter Ended 30 Jun 23 (Unaudited)	Year Ended 31 Mar 24 (Audited)
1.	Total Income from Operations	4,799.62	3,675.45	3,421.19	14,436.66
2.	Net Profit / (Loss) for the period (before Tax and Exceptional items)	1,317.46	603.42	977.22	3,248.67
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional items)	1,317.46	603.42	977.22	3,248.67
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional items)	984.74	371.39	739.69	2,368.25
5.	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	1,018.46	379.35	754.55	2,352.29
6.	Paid up Equity Share Capital	6,924.82	6,924.82	6,335.42	6,924.82
7.	Reserves (excluding Revaluation Reserve) as shown in audited financials				14,413.93
8.	Securities premium	8,230.78	8,230.78	4,258.69	8,230.78
9.	Net worth	22,333.15	21,314.70	15,196.35	21,314.70
10.	Outstanding Debt	74,299.58	71,545.77	54,247.65	71,545.77
11.	Outstanding Redeemable Preference Shares	-	-	-	-
12.	Debt Equity Ratio	3.33	3.36	3.57	3.36
13.	Earnings Per Share (of Rs. 10 /- each) (for continuing and discontinued operations)				
	1. Basic: (Rs)	1.42	0.56	1.17	3.69
	2. Diluted: (Rs)	1.42	0.56	1.17	3.69
14.	Capital Redemption Reserve	-	-	-	-
15.	Debenture Redemption Reserve	-	-	-	-
16.	Debt Service Coverage Ratio	NA	NA	NA	NA
17.	Interest Service Coverage Ratio	NA	NA	NA	NA

Note
a) The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the financial results are available on the websites of the BSE Limited and the company at www.bseindia.com and www.ikfhomefinance.com respectively.
b) For the items referred in sub-clauses (a), (b), (d) and (e) of the Regulation 52 (4) of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015, the pertinent disclosures have been made to the Stock Exchanges i.e., BSE Limited and can be accessed at www.bseindia.com.
c) The previous year / period figures have been regrouped / reclassified whenever necessary to confirm to the current financial period figures.

For and on behalf of the Board of Directors of
IKF Home Finance Limited
Sd/-
V Vasantha Lakshmi
Managing Director
DIN: 03610979

Place : Hyderabad
Date : 12 Aug 24

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.
దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73564280	పోలాకి అనిల్ కుమార్	10-06-22	20500	0050-విశాఖపట్నం	23-08-2024 3.30 PM
2	74098544	గెడ్డ అనిల్ కుమార్	04-04-23	18000	0050-విశాఖపట్నం	23-08-2024 3.30 PM
3	74228454	బుక్కే రవీంద్రనాయక్	25-05-23	45000	0704-కడప	22-08-2024 3.30 PM
4	75157656	నెట్టెం మహేశ్వర్ నాయుడు	15-04-24	400800	0705-అనంతపురం	23-08-2024 3.30 PM
5	74247956	రామకృష్ణ అక్కిన	02-06-23	35000	0741-తణుకు	22-08-2024 3.30 PM
6	74756273	మహమ్మద్ ఖలీల్	13-12-23	41000	0742-కర్నూలు	22-08-2024 3.30 PM
7	74198895	వేమ బ్రహ్మయ్య	16-05-23	73000	1023-ఒంగోలు	22-08-2024 3.30 PM
8	74756882	గుత్తా వెంకట బాలకృష్ణ	14-12-23	326000	1032-అనకాపల్లి	22-08-2024 3.30 PM
9	75164932	మరడ తిరుమలరెడ్డి	16-04-24	233000	1623-కాశీబుగ్గ	22-08-2024 3.30 PM
10	74229891	సంగం మణికంఠ	26-05-23	66000	1624-పిడుగురాళ్ల	23-08-2024 3.30 PM
11	74208485	అడబాల మధుసూదన్	19-05-23	33000	2119-అమలాపురం	22-08-2024 3.30 PM
12	74146921	అంబవరం ప్రతాప్ రెడ్డి	26-04-23	214500	2275-బద్వేల్	23-08-2024 3.30 PM
13	74353908	ఓరుగంటి సుధాకర్	10-07-23	200500	2275-బద్వేల్	23-08-2024 3.30 PM
14	75206079	బసిరెడ్డి అంకిరెడ్డి	02-05-24	137900	2275-బద్వేల్	23-08-2024 3.30 PM
15	74154122	సిద్ధం చిన్నా	29-04-23	30500	2275-బద్వేల్	23-08-2024 3.30 PM
16	73028351	ఆర్ భాస్కర్	04-05-21	57878	2379-చిత్తూరు	22-08-2024 3.30 PM
17	74230988	కుందుర్తి యలమందాచారి	26-05-23	54000	2381-మార్కాపూర్	23-08-2024 3.30 PM
18	73956934	కలింశెట్టి నాగవెంకట సత్యనారాయణ	27-01-23	149500	2382-నర్సాపూర్	22-08-2024 3.30 PM
19	73713225	పట్నాల ప్రదీప్	16-09-22	49000	2383-పాలకొల్లు	22-08-2024 3.30 PM
20	74721773	ఎం రాజేష్	02-12-23	62000	2384-పుత్తూరు	23-08-2024 3.30 PM
21	74215271	అల్లు అప్పలరాజు	23-05-23	22000	2389-తుని	23-08-2024 3.30 PM
22	73254332	నలదల రామ్ గోపాల్	29-09-21	2651000	2392-చీరాల	23-08-2024 3.30 PM
23	73558824	గుండ్రెడ్డి రామకోటేశ్వరరావు	07-06-22	1360000	2392-చీరాల	23-08-2024 3.30 PM
24	74172053	మాలా రాఖేష్ కుమార్	06-05-23	150000	2438-యెమ్మిగనూరు	23-08-2024 3.30 PM
25	74079906	మేకా ప్రతాప్ కుమార్	24-03-23	67500	2476-T నగర్-రాజమండ్రి	23-08-2024 3.30 PM
26	74173917	సుర్ల సూర్యరామ్మూర్తి నాయుడు	06-05-23	25000	2948-నర్సీపట్నం	27-08-2024 3.30 PM
27	74191167	నెలూరి వెంకట సత్యనారాయణ	12-05-23	25000	2948-నర్సీపట్నం	27-08-2024 3.30 PM
28	74360906	పందేనబోయిన రాజా భూపాల్	12-07-23	292558	2993-గిద్దలూరు	27-08-2024 3.30 PM
29	75013734	పట్లూరు నందిని	13-02-24	86500	2993-గిద్దలూరు	27-08-2024 3.30 PM
30	74233466	ఎం సాయి వాణి	29-05-23	120000	4246-రామ్ నగర్, అనంతపురం	23-08-2024 3.30 PM
31	73879480	ఇరగరాజు చెంచు కృష్ణయ్య	19-12-22	35000	4246-రామ్ నగర్, అనంతపురం	23-08-2024 3.30 PM
32	74482827	జిత్తుగ వేంకటేశ్వరరావు	24-08-23	52500	4518-కామవరపుకోట	27-08-2024 3.30 PM
33	74170732	పొడపాటి సునీంద్ర	05-05-23	10150	4518-కామవరపుకోట	27-08-2024 3.30 PM
34	74242544	కొక్కిరిమిట్ల వెంకట రామకృష్ణ	31-05-23	12000	4890-కొమరిపాలెం	23-08-2024 3.30 PM
35	74186460	బుద్దాల వెంకట రమణ	12-05-23	243200	5140-అన్నవరం దేవస్థానం	23-08-2024 3.30 PM
36	74181392	పసుపులేటి చక్రధర్	09-05-23	148400	5140-అన్నవరం దేవస్థానం	23-08-2024 3.30 PM
37	74184576	పంపన సత్తిబాబు	10-05-23	145400	5140-అన్నవరం దేవస్థానం-	23-08-2024 3.30 PM
38	74196154	కట్టుమూరి చిన్నా	16-05-23	141000	5140-అన్నవరం దేవస్థానం	23-08-2024 3.30 PM
39	74262917	పంపన సత్తిబాబు	06-06-23	106600	5140-అన్నవరం దేవస్థానం	23-08-2024 3.30 PM
40	74200721	పంపన సత్తిబాబు	17-05-23	82200	5140-అన్నవరం దేవస్థానం-	23-08-2024 3.30 PM
41	74173124	పంపన సత్తిబాబు	06-05-23	65400	5140-అన్నవరం దేవస్థానం-	23-08-2024 3.30 PM
42	74176895	వేపపోగు ప్రజ్వల్	08-05-23	36000	6308-BC రోడ్ - గాజువాక	27-08-2024 3.30 PM
43	74248223	N మణి కంఠేశ్వర రెడ్డి	02-06-23	594000	6507-జమ్మలమడుగు	22-08-2024 3.30 PM
44	74249246	N మణి కంఠేశ్వర రెడ్డి	02-06-23	227000	6507-జమ్మలమడుగు	22-08-2024 3.30 PM
45	74224537	చింతకుంట సుబ్బరత్నమ్మ	25-05-23	210000	6514-ప్రొద్దుటూరు 2	27-08-2024 3.30 PM
46	74245639	గుసిడి కృష్ణ	01-06-23	48000	7051-చీపురుపల్లి	23-08-2024 3.30 PM
47	74165391	తాడిగడప రవిచంద్ర	03-05-23	33400	9146-చింతలపూడి	27-08-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-08-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

తక్షణం తప్పుకోవాలి

దొంగ చేతికి తాళాలివ్వడమెలాగో, అనుంగు మిత్రులకు దేశాన్ని దోచిపెట్టడమెలాగో... కేంద్రంలోని మోడీ సర్కారుకు తెలిసినట్టు ఎవరికీ తెలీదేమో! అదానీ, అంబానీ లాంటి వారి అక్రమాలకు వత్తాసు పలుకుతూ... కోట్లాదిమంది చిన్న మదుపరులకు తీవ్ర నష్టం కలిగించడం దారుణం. అదానీ, సెబీ చీఫ్‌ల కుమ్మక్కుపై హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసి మూడు రోజులు దాటినా కేంద్రం కాని, సెబీని పర్యవేక్షించే ఆర్థిక మంత్రిత్వశాఖ కాని స్పందించలేదు. అవినీతిపరులను జైళ్లలో పెడతానని చెప్పే ప్రధాని... ప్రతిపక్షాలు ఎంతగా నిలేస్తున్నా మూగనోము పట్టారు. మొత్తం వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసి నిజానిజాలు నిగ్గు తేల్చాలి. అదానీ కంపెనీలతో కుమ్మక్కైన సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్ తక్షణమే రాజీనామా చేయాలి.

స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ కంపెనీ హిండెన్‌బర్గ్ ఏడాది క్రితం ఇచ్చిన నివేదిక అదానీ షేర్ల విలువను అసాధారణంగా పెంచడం ద్వారా సాగించిన లక్షల కోట్ల దోపిడీని బయట పెడితే... తాజా నివేదిక వాటిని నియంత్రించాల్సిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్‌పర్సన్ మాధబి బుచ్ కంపెనీలకు అదానీ కంపెనీతో ఉన్న అక్రమ లావాదేవీలను కళ్లకు గట్టింది. అదానీ కంపెనీల అక్రమాల వల్ల లక్షలమంది మదుపరులు రోడ్డునపడినా... కేంద్రానికి గాని, సెబీకి గాని చీమ కుట్టినట్టయినా లేదు. అరోగా తదితర కంపెనీల ద్వారా అదానీ కంపెనీలతో లావాదేవీలు జరిపినట్టు సెబీ చీఫ్ అంగీకరించారు కూడా! అంతేకాదు తనను 2017లో ఆ స్థానంలో కూర్చోబెట్టిన అదానీకి అడుగడుగునా వత్తాసు పలుకుతూ సెబీ స్వతంత్రతను పాతాళానికి పాతేశారు. అదానీ గ్రూపు వాటాల విలువ హఠాత్తుగా ఎందుకు పెరిగిపోయాయో పరిగణనలోకి తీసుకోకుండా, షార్ట్ సెల్లింగ్ కార్యకలాపాలపైనే గత ఏడాది ఆరోపణల తరువాత దర్యాప్తు జరిపించారు. తాజా ఆరోపణల తర్వాత కూడా స్పందన అదేవిధంగా ఉంది. పరస్పర ప్రయోజనాలు కలిగిన అంశాల్లో ఆమె తనను తాను కాపాడుకుంది అని మాత్రమే సెబీ పేర్కొంది. దీనిపై ఏవిధమైన స్పష్టతా సెబీ ఇవ్వలేదు. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి సంబంధమున్న మారిషస్ ఫండ్‌లో మాధబి, ఆమె భర్త పెట్టుబడులుపై నేటికీ విచారణ జరుగుతున్నా... వివరాలు మాత్రం బయటకు రాలేదు. గౌతమ్ అదానీతో రెండుసార్లు సమావేశమైనా సుప్రీంకోర్టుకు గాని, అది నియమించిన నిపుణుల కమిటీకి గాని వివరాలివ్వలేదు. సెబీ అంతగా సాగిలపడటానికి అసలు కారణం మోడీ నేతృత్వంలోని ప్రభుత్వానికి, అదానీకి వున్న బంధమే అనేది అందరికీ తెలిసిందే! గత ఏడాది పార్లమెంట్‌ను స్తంభింపజేసినా.. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసేందుకు కేంద్రం ససేమిరా అంది. 1982 నాటికి ఒక శాతం శత కోటీశ్వరుల వద్ద ఆరు శాతం సంపద పోగుపడితే, నేడు 22.6 శాతానికి పెరిగిపోయింది. ఈ అసమానతలను తగ్గించకపోగా... అనుంగు మిత్రులకు లక్షల కోట్ల ప్రజల సంపద దోచిపెట్టడం క్షంతవ్యం కాదు!

విదేశీ కంపెనీలతో ప్రతిపక్షాలు కుమ్మక్కై పెట్టుబడులను అడ్డుకుంటున్నాయని, ఆర్థిక అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంద్రంతోపాటు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న వాదనలు తాడిచెట్టు ఎందుకెక్కావంటే దూడకు గడ్డికోయడానికి అన్నట్టున్నాయి! తాజా కుంభకోణాల వల్ల లక్షలాదిమంది భారతీయ మదుపరులు రోడ్డున పడితే వారికి ఎవరు భద్రత కల్పిస్తారు? అదానీనా? సెబీనా? ప్రధాని మోడీనా? ఎన్నికల ఫలితాల తరువాత స్టాక్ మార్కెట్ ఆకాశానికెళ్తుందంటూ వ్యాఖ్యలు చేసి తీవ్రంగా నష్టపోయేలా చేసిన ప్రధాని...ఇప్పటికైనా తన అనుంగు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం సాధారణ మదుపరులను బలి చేయడం మానుకోవాలి. మాధబి పురి బుచ్‌పై ఆధారాలతో సహా ఆరోపణలు చేసినందున, దీనిపై తగు దర్యాప్తు జరిగేంతవరకు సెబీ ఛైర్‌పర్సన్ పదవి నుంచి ఆమె తప్పుకోవాలి. అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో అవకతవకలకు, మనీ లాండరింగ్‌కు సంబంధించిన మొత్తం వ్యవహారంపై దర్యాప్తునకు జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రపంచ వ్యాప్తంగా మన దేశంలో షేర్‌మార్కెట్ విశ్వసనీయతకు విఘాతం కలిగించే డొల్ల కంపెనీలపై నిగ్గుతేల్చాలి.

మహనీయుల మాట

అందమైన బాహ్య రూపం
ఎప్పుడైనా మోసం చెయ్యవచ్చు.
కానీ విప్లవం పట్ల నిబద్ధత గల ఆత్మ
సౌందర్యం ఏనాటికీ మోసం చెయ్యదు.
- మావో జెడాంగ్,
చైనా కమ్యూనిస్టు యోధుడు.

毛澤東

ఆమె ఆటను చిదిమేసింది ఎవరు?

వ్యాఖ్య

అన్విత్

పతకాల పట్టికలో దేశాన్ని ముందుకు నిలపడానికి తన ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి కుస్తీకి సిద్ధమైన నిజమైన యోధురాలు వినేశ్ ఫోగాట్. ఏ మూల నుండి వచ్చిన ఆలోచనో, ఎవరి నుండి వచ్చిన ఆదేశమో, ఎవరెవరు కలిసి పన్నిన కుట్రో తెలియదు. అర్థాంతరంగా ఆమె ఆటను చిదిమేశారు. పోటీకి అర్హత లేదు పొమ్మన్నారు. ఇది కుట్ర అని కోట్లాది భారతీయుల హృదయాలు మూగగా రోదిస్తున్నాయి. ఈ కుట్రకు కారణమైన లోపలివారు ఎవరా అని ప్రశ్నిస్తూ కోటానుకోట్ల కళ్ళు ఒకేవైపు చూస్తున్నాయి. ఆ చూపుల్లో చిక్కుకున్న వారి నేర చరిత్ర అలాంటిది. తమను కాదంటే ఎలా వెంటాడి వేధిస్తారో, ఎలా అణచివేస్తారో, ఎలా నిర్బంధిస్తారో, ఎంత క్రూరంగా వ్యవహరిస్తారో కళ్లెదుట కనిపిస్తుంటే అనుమానించక ఏం చేస్తారు?

ఆమె బంగారు పతకానికి అడుగు దూరంలో నిలిచింది. గెలుపు పోరాటంలో పడి లేచింది. ఆట కోసం మొదట్లోనే ఊరితో, బంధువులతో పోరాడింది. ఆ తర్వాత క్రీడాకారిణుల జీవితాలతో ఆడుకునే రాజకీయ కామాంధులతో పోరాడింది. వంద గ్రాముల బరువు ఆమె ఆటను, ఆట జీవితాన్ని ముగింపు పలికేలా చేసింది. పారిస్ ఒలింపిక్స్‌లో మనకు ఒక్క బంగారు పతకమైనా రాదేమోనన్న దేశ ప్రజల గుండె బరువును దించడానికి ఆ రాత్రంతా తనతో తాను కఠినంగా పోరాడింది. పతకాల పట్టికలో దేశాన్ని ముందుకు నిలపడానికి తన ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి కుస్తీకి సిద్ధమైన నిజమైన యోధురాలు వినేశ్ ఫోగాట్. ఏ మూల నుండి వచ్చిన ఆలోచనో, ఎవరి నుండి వచ్చిన ఆదేశమో, ఎవరెవరు కలిసి పన్నిన కుట్రో తెలియదు. అర్థాంతరంగా ఆమె ఆటను చిదిమేశారు. పోటీకి అర్హత లేదు పొమ్మన్నారు. ఇది కుట్ర అని కోట్లాది భారతీయుల హృదయాలు మూగగా రోదిస్తున్నాయి. ఈ కుట్రకు కారణమైన లోపలివారు ఎవరా అని ప్రశ్నిస్తూ కోటానుకోట్ల కళ్ళు ఒకేవైపు చూస్తున్నాయి. ఆ చూపుల్లో చిక్కుకున్న వారి నేర చరిత్ర అలాంటిది. తమను కాదంటే ఎలా వెంటాడి వేధిస్తారో, ఎలా అణచివేస్తారో, ఎలా నిర్బంధిస్తారో, ఎంత క్రూరంగా వ్యవహరిస్తారో కళ్లెదుట కనిపిస్తుంటే అనుమానించక ఏం చేస్తారు? సాటి క్రీడాకారిణుల మానప్రాణాల కోసం ఢిల్లీ వీధుల్లో సంవత్సరం రోజులుగా ఎవరితో పోరాడిందో ఈ దేశం ఎలా మరుస్తుంది? నాడు పోలీసుల క్రూరత్వానికి, సామాజిక మాధ్యమాల వేధింపులకు ఎలా గురైందో దేశం మరలా గుర్తుచేసుకుంది. ఆమె ఫైనల్‌కు చేరిన వెంటనే నెటిజన్లు పెట్టిన పోస్టులు, చేసిన కామెంట్లు చూసిన వారికి ఈ దేశ ఆత్మ ఆమెకు మద్దతుగా ఎంత బలంగా నిలిచిందో రుజువు చేసింది. అది ఏలికల కంటికి కునుకు లేకుండా చేసిందేమో! 'నాపై కుస్తీ గెలిచింది' అన్న ఫోగాట్ మాటల వెనుక ఆంతర్యమేమిటో, ఆ యువ తరంగంపై గెలిచిన కుట్రదారులు ఎవరో?

2020లో 53 కిలోల బరువు వున్న రెజ్లర్ల పోటీల్లో పాల్గొన్న ఫోగాట్, 2024లో 50 కిలోల క్యాటగిరీలో పాల్గొంది. 50 కిలోల ఈవెంట్‌లో ఫోగాట్ పాల్గొంటే, మరో క్రీడాకారిణి 53 కిలోల ఈవెంట్‌లో పాల్గొంటుందని అధికారులు చెబితే ఏమాత్రం సందేహించకుండా క్రీడా స్ఫూర్తితో, దేశానికి ఇంకో పతకం వస్తే చాలని అంగీకరించి 50 కిలోల క్యాటగిరీలో పోటీకి దిగిన నిజమైన దేశభక్తురాలు వినేశ్ ఫోగాట్. అయితే ఆమె స్థానంలో 53 కిలోల ఈవెంట్‌లో పాల్గొనాల్సిన యోధురాలు పోటీలో పాల్గొనకుండానే ఇంటి దారి పట్టింది. దీనంతటికి కారణం ఎవరు? ఇదంతా ఎందుకు జరిగింది? సెమీ ఫైనల్స్‌లో పాల్గొనేటప్పుడు 50 కిలోల లోపు వుండి, రాత్రికి రాత్రే 52.8 కిలోలకు ఎలా పెరిగింది? నిపుణులైన శిక్షకుల సమక్షంలో వున్న ఆమె కొన్ని గంటల వ్యవధిలో రెండున్నర కిలోల బరువు పెరగడం సాధ్యమేనా? దానికి కారకులు ఎవరు? ఇది సహజంగా జరిగిందా, లేదా అదృశ్య శక్తులు దుష్ట పన్నాగమా అని దేశ ప్రజానీకం, ముఖ్యంగా యువతరం భావిస్తే తప్పేముంది?

'మా ప్రభుత్వాన్ని, మోడీని ఎంత విమర్శించినా ఆమెను ఒలింపిక్స్‌కు పంపామని' బిజెపి మహిళా నాయకురాలు, వినేశ్ ఫోగాట్‌ను పారిస్ ఒలింపిక్స్‌కు పంపడానికి ఆమె శిక్షణకు డెబ్బై లక్షలు ఖర్చు చేశామని కేంద్ర క్రీడల మంత్రి, మహిళలు తమ బరువును అదుపులో పెట్టుకోకపోతే ఎలా అని మరో నేత మాట్లాడడం క్రీడల పట్ల వీరి మనస్తత్వాన్ని చాటిచెబుతుంది. వినేశ్ ఫోగాట్ ఆట తీరుపై, ఆమె వ్యక్తిత్వంపై సోషల్ మీడియాలో జరుగుతున్న నీచమైన దాడి చూసిన తర్వాత అనుమానాలు మరింత బలపడతాయి. ఫోగాట్ కోరిక మేరకు 53 కిలోల నుండి 50 కిలోల ఈవెంట్‌కు పంపారట. ఆమె కోరితేనే విదేశీ కోచ్‌ను ఏర్పాటు చేశారట. ఆమె అడిగితేనే విదేశీ స్టార్ హోటల్‌లో విడిది ఇచ్చారట. ఇలాంటి పొంతన లేని వార్తలను ఎవరు సృష్టిస్తారో, ఎవరు ప్రచారంలోకి తెస్తారో అబద్ధాల యూనివర్సిటీ మూర్ఖపు పట్టాదారులతో బాధింపబడుతున్న వారికి, చురుకైన దేశ ప్రజలందరికీ తెలుసు. అందుకే ప్రముఖులతో పాటు, కోట్ల మంది వినేశ్ ఫోగాట్‌కు అండగా నిలిచారు. మా హృదయాలను గెలిచావంటూ ఆమెను అభినందిస్తున్నారు.

వినేశ్ ఫోగాట్ ఎవరి అండతోనో, అడ్డదారుల్లోనో ఆటల్లోకి రాలేదు. ఆమె జీవితమంతా పోరాడుతూనే వుంది. హర్యానాకు చెందిన ప్రఖ్యాత మల్ల యోధుడు రాజ్‌పాల్ ఫోగాట్ కుమార్తె వినేశ్ ఫోగాట్. గ్రామంలో అనేక అవమానాలను, ఛీత్కారాలను ఎదుర్కొని తన ఇద్దరు కూతుళ్లతో పాటు, ఆ గ్రామంలో అనేక మందిని మల్ల యోధులుగా తీర్చిదిద్ది, ఆ గ్రామ ప్రజల నుండే కాక, దేశ ప్రజల ప్రశంసలు పొందిన యోధుడు రాజ్‌పాల్. ఈయన అన్న కూడా మల్లయోధుడే. ఆయన దగ్గరే వినేశ్ కుస్తీ మెళకువలు నేర్చుకుంది. తనను తాను తీర్చిదిద్దుకుంది. ఎలాంటి సౌకర్యాలు లేని నేలపై పడి లేచి, గాయాలపాలై, నిరాశ, నిరుత్సాహాల ఉచ్ఛ్వాస నిశ్వాసాలతో యోధురాలిగా తీర్చిదిద్దబడిన ఫోగాట్ జీవితం క్రీడాకారులకు, దేశ యువతకు స్ఫూర్తిదాయకం. 1994 ఆగస్టు 25న జన్మించిన ఫోగాట్ 2014, 2018, 2022 కామన్‌వెల్త్ గేమ్స్‌లో బంగారు పతకాలను సాధించింది. 2018 ఆసియా క్రీడలలో బంగారు పతకాన్ని దక్కించుకుంది. అంతర్జాతీయ పోటీల్లో ఇప్పటి వరకు ఆమె ఐదు బంగారు, మూడు వెండి, ఏడు కాంస్య పతకాలు సాధించి, పారిస్ ఒలింపిక్స్‌లో పతకం గ్యారంటీ చేసుకుంది. దేశ ప్రజలు ఆశించినట్లు జరిగి వుంటే ఒలింపిక్స్‌లో మొదటి స్వర్ణం గెలిచిన యోధురాలిగా ఈ పాటికి కీర్తి ప్రతిష్టలను పొంది వుండేది. 2016 నుండి వరుసగా మూడు ఒలింపిక్స్ పోటీల్లో పాల్గొన్నది. ఒలింపిక్స్‌లో ఫైనల్‌కు చేరుకున్న మొట్ట మొదటి భారతీయ మహిళా మల్ల యోధురాలు ఫోగాట్. తన శక్తిని చాటి, దేశ ఖ్యాతిని నిలపడానికి ఆమె చేసిన కృషి వల్లే 2016లో అర్జున అవార్డు దక్కేలా చేసింది. 2018లో పద్మశ్రీ అవార్డుకు నామినేట్ అయ్యేటట్లు చేసింది.

ఒలింపిక్స్‌లో మన దేశ చరిత్ర సుదీర్ఘమైనదే. 1900 సంవత్సరం నుండే ఒలింపిక్స్ ఆటల్లో భారతదేశం పాల్గొంటున్నది. అయితే వలస పాలనా కాలంలో పేరుకు మనం దేశం పాల్గొంటున్నా ఆటగాళ్ళు మాత్రం బ్రిటీష్ వారు. లేదా వారి మన్ననలను పొందినవారే. స్వాతంత్ర్యానంతరం 1948లో లండన్‌లో జరిగిన ఒలింపిక్స్ పోటీల్లో 79 మంది క్రీడాకారులు పాల్గొని ఒక బంగారు పతకాన్ని సాధించి... భారతదేశాన్ని పతకాల జాబితాలో 22వ స్థానంలో నిలిపారు. ఆ తర్వాత ఇరవై ఏళ్లకు 1996 నాటికి 71వ స్థానం, ఇప్పుడు జరుగుతున్న పారిస్ ఒలింపిక్స్‌లో 65-67వ స్థానాల్లో నిలిచాము. మన దేశం పాల్గొన్న 24 ఒలింపిక్స్ పోటీల్లో ఇప్పటి వరకు పది బంగారు పతకాలు దక్కాయి. ఇందులో ఏడు హాకీ పోటీల్లో వచ్చినవి. వ్యక్తిగత పోటీల్లో 2008 వరకు మన దేశానికి బంగారు పతకం రాలేదు. ఆ సంవత్సరం బీజింగ్‌లో జరిగిన పోటీల్లో అభినవ్ బింద్రా, ఆ తర్వాత మరో 12 ఏళ్ళకు 2020లో నీరజ్ చోప్రా బంగారు పతకాన్ని సాధించారు. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన భారత తొలి మహిళ కరణం మల్లీశ్వరి. ఈమె మన తెలుగు బిడ్డ. 148 కోట్ల మంది జనాభా వున్న దేశంలో, అందులో అత్యధిక యువత వున్న దేశానికి గౌరవప్రదమైన పతకాలు ఎందుకు రావడంలేదు? క్రీడాకారుల లోపమా, క్రీడలను ప్రోత్సహించే పాలక విధానాల లోపమా?

విద్యా వ్యవస్థను కార్పొరేట్ వ్యాపారం చేసి చిన్నారుల్లో వున్న సృజనాత్మకను గుర్తించ నిరాకరించి, మార్కులు, ర్యాంకులు అంటూ ఆటపాటలకు బాల్యాన్ని దూరం చేసే విధానం మారకుండా క్రీడాకారులు ఎక్కడి నుండి వస్తారు. ఆట స్థలాల్లో వుండాల్సిన యువతతో సెల్లులు పట్టించి సెల్ గేమ్‌లు, వీడియో గేమ్‌లు ఆడిస్తూ వారి యవ్వనాన్ని ధ్వంసం చేసేస్తుంటే, విజ్ఞానం వికసించాల్సిన కాలేజీల్లో గంజాయి దుర్వాసన కొడుతుంటే మట్టి నుండి మాణిక్యాలు ఎక్కడి నుండి వస్తాయి. ఆటల్లో రాజకీయాలు, అధికార బంధు ప్రీతి, క్రీడలే ఆడలేనివారు క్రీడల అధారిటీలకు అధ్యక్షులు, క్రీడాకారుల పట్ల చులకన భావం, క్రీడాకారిణులపై లైంగిక వేధింపులు...ఇన్ని చీడ పురుగుల మధ్య క్రీడావనం ఎలా పుష్పిస్తుంది, దేశానికి పతకాల గుభాళింపు ఎలా తెస్తుంది? వినేశ్ ఫోగాట్ శిక్షణపై పెట్టిన ఖర్చుల లెక్కలు చెప్పిన దేశ క్రీడాశాఖ మంత్రి ప్రస్తుత ఒలింపిక్స్‌కు ఇద్దరు అథ్లెట్లను మాత్రమే పంపిన గుజరాత్‌కు రూ. 400 కోట్లు, 24 మంది క్రీడాకారులను పంపిన హర్యానా, 19 మందిని పంపిన పంజాబ్‌లకు రూ. వంద కోట్ల లోపే కేటాయించడానికి గల కారణాలేమిటో చెప్పలేదు. ఆటలకు కేటాయిస్తున్న ప్రభుత్వ నిధుల్లో అత్యధిక భాగం క్రికెట్‌కు మాత్రమే కేటాయిస్తూ, క్రికెట్ మాత్రమే మనందరి ఆట అన్నట్లు, ఆ ఆటగాళ్లు మాత్రమే క్రీడాకారులన్నట్లు మీడియాలో ప్రచారం చేస్తూ ఒలింపిక్స్‌లో, కామన్‌వెల్త్, ఆసియా గేమ్స్‌లో పతకాలు రాలేదని వగచిన ఏమి ఫలితం?

వినేశ్ ఫోగాట్ పతకాన్ని గెలవకపోయినా కోట్ల మంది హృదయాలను జయించింది. ఆమె తన ఆటకు ముగింపు పలికి క్రీడల పట్ల ప్రభుత్వ విధానాలను నిలదీసింది. ఆధునిక సమాజంలో కూడా ఆడపిల్లలు అణచివేతకు గురవుతున్న తీరును నిరసిస్తూ, అందుకు ఆటలు కూడా మినహాయింపు కాదని, పోరాటం ద్వారా ఆమె తెలియచెప్పింది. మార్పు కోసం తపించేవారు నిత్యం పోరు సల్పుతుంటారనడానికి ఫోగాట్ జీవితమే ఉదాహరణ.

న్యాయం... ఖరీదైన వ్యవహారం!

సమస్య



భూములను కబ్జా చేసే భూ బకాసురులను ఎదుర్కోలేక...డబ్బు, అధికార మదంతో విర్రవీగే వారిని తట్టుకోలేక న్యాయాన్ని మరిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజువారీ కూలీ పోతుందని సమయం తీయలేక, పేదరికంతో డబ్బులు ఖర్చు పెట్టలేక న్యాయస్థానాల్లో పోరాడలేని స్థితి వచ్చింది. సంవత్సరాల తరబడి సాగే విచారణలు, కోర్టు ఫీజులు ఇలా అనేక అంశాలు మోయలేని భారంగా మారుతున్నాయి. ఇంత ఖర్చును భరించి న్యాయం పొందాలంటే నిరుపేదలు, సామా న్యులకు సాధ్యం కావడం లేదు.

అందరూ సమానమని, అందరికీ న్యాయం పొందే ప్రాథమిక హక్కు ఉందని భారత రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నది. అయితే ఆర్థిక అసమానతలు, కుల వివక్ష, పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగ సమస్యల కారణంగా పేదలకు న్యాయం సత్వరం అందడం లేదని చరిత్ర చెబుతున్న వాస్తవం. ప్రముఖ లాయర్లు రూ.10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారని గతంలో కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేసిన కిరణ్ రిజిజు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రధాన నగరాల్లో ప్రత్యేకంగా 'లా ఫిమ్స్' ఏర్పాటు చేస్తున్నారు. న్యాయవాద వృత్తిని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లారు. దీనిపై రిటైర్డ్ జస్టిస్ ఎన్వీ రమణ ఓ ప్రోగ్రామ్‌లో స్పందించారు. లాయర్లకు కొత్త కంపెనీలు అవకాశాలు కల్పిస్తున్నాయని, లా కంపెనీలు రావడం వల్ల యువకులు ఈ ప్రొఫెషన్‌లోకి వస్తున్నారని అన్నారు. కానీ దీని వల్ల సామాన్యులకు న్యాయం దూరం అవుతోందని, వాళ్లు ఆ కార్పొరేట్ ఫీజులు భరించలేరని పేర్కొన్నారు.

న్యాయస్థానాల ద్వారా న్యాయం పొందడం ప్రస్తుతం ఖరీదైన వ్యవహారంగా మారింది. కోర్టు రుసుము, న్యాయవాది ఫీజు, ఇతర ఖర్చులను భరించాల్సి ఉంటుంది. దీంతో తనకు జరిగిన అన్యాయంపై న్యాయస్థానాల ద్వారా పరిష్కారం పొందడం పేద ప్రజలకు సాధ్యం కావడం లేదు. దేశ జనాభాలో అధిక శాతం మంది పేదరికంలో జీవిస్తున్నారు. అంతేకాకుండా వారికి కోర్టు విధానాలపై సరైన అవగాహన ఉండడం లేదు. కోర్టులు, కేసులు అనగానే భయాందోళనకు గురికావాల్సిన స్థితి. దీంతో న్యాయం అందని ద్రాక్షలా మారింది. న్యాయం ఆలస్యం కావడం కూడా ఒక శిక్షేనని గుర్తించాల్సిన అవసరముంది. పెద్దలకు ఒక సమస్య చిన్నగానే కనిపించినా.. అది పేదలకు పెద్ద సమస్యేననే విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది.

లాయర్‌ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుంది. దీని కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుంది. అయితే దీనిపై సామాన్య ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన ఉండడం లేదు. పరిమితి లోపు వార్షికాదాయం ఉన్న వారు ఈ సంస్థ ద్వారా కింది స్థాయి కోర్టు నుంచీ సుప్రీం కోర్టు వరకు తమ కేసులు వాదించుకోవడానికి ఉచితంగా న్యాయ సహాయం పొందే వీలుంది. మహిళలు తమ వార్షికా దాయంతో సంబంధం లేకుండా ఎవరైనా సరే ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చు. ఇక్కడ దరఖాస్తు చేసుకుంటే.. అన్నీ పరిశీలించాక.. సంస్థ కేసును వాదించడానికి ఒక లాయర్‌ను నియమిస్తుంది. కోర్టు ఫీజులు, సాక్షులకు సంబంధించిన వ్యయాలు, ఆ కేసుకు సంబంధించి మరే ఇతరత్రా సమంజసమైన ఖర్చులు భరిస్తుంది. అప్పీలు మెమో, అభ్యర్థనలు, కేసుకు సంబంధించిన డాక్యుమెంట్ల అనువాదం, అచ్చువేయడం తదితర పనులకు సాయం చేస్తుంది. కేసు విచారణకు సంబంధించి అవసరమైన ఇతర కేసులకు సంబంధించి తీర్పుల కాపీలు, ఉత్తర్వులు, సాక్ష్యాలకు సంబంధించి నోట్స్ ఇతరత్రా పత్రాలను సిద్ధం చేసి సమకూర్చి పెడుతుంది. ఉచిత న్యాయ సేవలు పొందాలను కునేవారు తమ కేసు ఏ కోర్టు పరిధిలోకి వస్తుందో తెలుసుకుని అక్కడి న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ లోనూ దరఖాస్తు చేసుకునే వీలుంది.

- ఫిరోజ్ ఖాన్, సెల్ : 9640466464

రష్యా, ఉక్రెయిన్ @ 900 రోజులు

అంతర్జాతీయం



యుద్ధ సమయంలో శత్రు సంహరణ కంటే ముందు నిజం చచ్చిపోతుంది. రష్యా మిలిటరీ చర్య ప్రారంభించిన నాటి నుంచి పశ్చిమ దేశాల మీడియా ప్రచారం అంతా పుతిన్ సేనల ఓటమి ఈ క్షణమో మరో క్షణంలోనో జరగబోతోందని గత 900 రోజులుగా చెబుతూనే ఉంది. అదే మాదిరి పుతిన్ కూడా కొద్ది రోజుల్లోనే జెలెన్‌స్కీని తన కాళ్ల దగ్గరకు రప్పించుకుంటానని చెప్పాడు. రెండూ జరగలేదు. దాడుల పద్ధతులు, ఎత్తుగడలూ మారాయి. ఇంతవరకు ఎటువైపు ఎంత మంది మరణించిందీ ఎవరూ నిజం చెప్పటం లేదు. ఉద్రిక్తతలు సడలటానికి మూడు సూత్రాలను పాటించాలని... ఈ వివాదంలో తటస్థంగా ఉన్న చైనా సూచించింది. యుద్ధ రంగాన్ని విస్తరించకుండా, పోరు మరింతగా దిగజారకుండా చూడటంతో పాటు ఏ పక్షమూ మంటను ఎగదోయవద్దని పేర్కొన్నది.

ఉక్రెయిన్‌పై 2022లో రష్యా ప్రారంభించిన సైనిక చర్యకు 900 రోజులు పూర్తయ్యాయి. తాజా పరిణామం ఏమంటే తమ సేనలు రష్యా లోని కురుస్క్ ప్రాంతంలో వెయ్యి చదరపు కిలోమీటర్ల మేరకు ఆక్రమించుకున్నట్లు జెలెన్‌స్కీ ప్రకటించాడు. విస్తీర్ణం ఎంత అనేదాని మీద భిన్న కథనాలు వచ్చాయి. తమ భద్రత కోసమే ఈ దాడులన్నాడు. రష్యా ప్రభుత్వం అక్కడి జనాభాను ఇతర ప్రాంతాలకు తరలించింది. ఇప్పటి వరకు ఆత్మరక్షణకే పరిమితమైన ఉక్రెయిన్ తన బలాలన్నింటినీ కూడగట్టుకొని ఈ దాడి ద్వారా సాధించేదేమిటి అన్నది ఒక ప్రశ్న. ఈ పరిణామం సంక్షోభ తీరుతెన్నులనే మార్చివేసిందా అన్న రీతిలో మథనం జరుగుతోంది.

ఎం. కోటేశ్వరరావు

ఆ ప్రాంతానికి పెద్ద ఎత్తున సిబ్బందిని, సాయుధ వాహనాలను తరలిస్తున్నట్లు రష్యా మిలిటరీ ప్రకటించింది. నలభై కిలోమీటర్ల వెడల్పున పన్నెండు కిలోమీటర్ల మేరకు ఉక్రెయిన్ సేనలు చొచ్చుకొని వచ్చాయని 28 జనావాసాలు ఆ ప్రాంతంలో ఉన్నట్లు మొత్తం లక్షా 80 వేల మంది పౌరులకు గాను లక్షా 21 వేల మందిని వేరే ప్రాంతాలకు తరలించినట్లు కురుస్క్ గవర్నర్ సోమవారం నాడు ప్రకటించాడు. ఉక్రెయిన్ సేనల నష్టాలు పెరుగుతున్నాయని, పోరుకు సిద్ధంగా ఉన్న దళాలన్నింటినీ జెలెన్‌స్కీ సరిహద్దులకు తరలిస్తున్నాడని, తగిన శాస్తి అనుభవిస్తారని పుతిన్ టీవీ ప్రసంగంలో చెప్పాడు. అయితే కురుస్క్ ప్రాంతానికి ఆనుకొని ఉన్న ఉక్రెయిన్ భూభాగంలో ఉన్న జనాన్ని కూడా వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరోవైపున ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి.

తమకు పూర్తి స్థాయిలో గగనతల రక్షణ వ్యవస్థలను అందించాలని మిత్ర దేశాలకు జెలెన్‌స్కీ విజ్ఞప్తి చేశాడు. పోరు దీర్ఘకాలం సాగుతుందని, కష్టతరంగా ఉంటుందని ఉక్రెయిన్ మాజీ మిలిటరీ అధికారి ఒకరు చెప్పారు. సైనిక చర్య ప్రారంభమైన తరువాత తమ గడ్డపై కొన్ని సందర్భాల్లో ఎదురుదాడులు చేసినా రష్యా భూభాగంపై దాడికి దిగటం ఇదే ప్రథమం. ఇప్పటికే ఉక్రెయిన్‌లోని ఐదో వంతు ప్రాంతం రష్యా లేదా దాని అనుకూల శక్తుల ఆధీనంలో ఉంది. దాన్ని విడిపించుకొనేందుకు ఇప్పటి వరకు చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలను రష్యా తన ఆధీనంలోకి తెచ్చుకుంటున్నది. ఉక్రెయిన్ మౌలిక సదుపాయాలను దెబ్బ తీసి వెన్ను విరుస్తున్నది. అమెరికా, ఇతర నాటో దేశాలు అందిస్తున్న వందల కోట్ల డాలర్లు, టన్నుల కొద్దీ ఆయుధాలు దేనికీ కొరగాకుండా పోతున్నాయి. ఆగస్టు ఐదవ తేదీ నుంచి జెలెన్‌స్కీ సేనలు దాడులను ప్రారంభించినప్పటికీ రష్యన్లు ఏం చేస్తున్నారన్నది ప్రశ్న. వ్యూహాత్మకంగా రానిచ్చారా, పసిగట్టలేకపోయారా లేక తగిన సన్నాహాలు లేవా? బాగా లోపలకు రానిచ్చి చుట్టుముట్టాలన్న ఎత్తుగడ కూడా ఉందంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య 1,974కిలో మీటర్ల భూ, 321కిలో మీటర్ల సముద్ర సరిహద్దు ఉంది. ఇంత పొడవునా సేనలను మోహరించటం ఏ దేశానికీ సాధ్యం కాదు. ఈ కారణంగానే కేంద్రీకరణ తక్కువగా ఉన్న కురుస్క్ ప్రాంతాన్ని ఉక్రెయిన్ ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. ఈ ప్రాంతం మాస్కోకు 530 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడ రష్యా నుంచి ఐరోపాకు సరఫరా చేసే సుదర్జా సహజవాయు పంప్ స్టేషన్ తప్ప ఇతరంగా ముఖ్యమైనవేవీ లేవు. దాన్ని ముట్టడించేందుకు ఉక్రెయిన్ చూస్తున్నది.

తాజా దాడి రష్యాతో బేరసారాలాడేందుకు జెలెన్‌స్కీ వేసిన ఎత్తుగడగా కూడా కొందరు వర్ణిస్తున్నారు. సోమవారం నాడు పుతిన్ కూడా అదే చెప్పాడు. శాంతి చర్చలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో తన పశ్చిమ దేశాల యజమానుల సాయంతో పరిస్థితిని మెరుగుపరచుకొనే ఎత్తుగడ ఇది అన్నాడు. ఒకవేళ ఉక్రెయిన్ పరాభవం పాలైతే దానికి కొత్తగా పోయేదేమీ లేదు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా గడ్డ మీద 900 రోజుల పాటు సాగిన మిలిటరీ చర్య లేదా యుద్ధం ఇది తప్ప మరొకటి లేదు. రష్యాను ఓడించేందుకు మనమెందుకు ఉక్రెయిన్‌కు సాయం చేయాలి, దాని వలన మనకొచ్చే లాభం ఏమిటన్న ప్రశ్న అమెరికాలో తలెత్తుతున్నది. నవంబరులో జరిగే అధ్యక్ష, ఇతర ఎన్నికల్లో ఈ అంశాన్ని ముందుకు తెచ్చి లబ్ధి పొందేందుకు రిపబ్లికన్లు, డెమోక్రాట్లు ప్రయత్నిస్తున్నారు. ట్రంపు గెలిస్తే తాము మునిగినట్లే అని ఉక్రెయిన్ భయపడుతున్నది. డెమోక్రాట్లు గెలిచినా ఎంత మేరకు, ఎంతకాలం మద్దతు ఇస్తారన్నది సందేహమే. ఉక్రెయిన్ నాటోలో చేరకూడదన్నది రష్యా ప్రధానమైన షరతు. దానికి అమెరికా, ఇతర నాటో దేశాలు ససేమిరా అంటున్నాయి. రష్యా సైనిక చర్య వెనుక ఉన్న కీలక అంశమిదే. క్రిమియాతో పాటు స్వాతంత్ర్యం ప్రకటించుకున్న, రష్యా ప్రభావంలో ఉన్న ప్రాంతాలన్నింటినీ తమకు అప్పగించి సార్వభౌమత్వానికి హామీ ఇవ్వాలని ఉక్రెయిన్ కోరుతున్నది. యుద్ధ సమయంలో శత్రు సంహరణ కంటే ముందు నిజం చచ్చిపోతుంది. రష్యా మిలిటరీ చర్య ప్రారంభించిన నాటి నుంచి పశ్చిమ దేశాల మీడియా ప్రచారం అంతా పుతిన్ సేనల ఓటమి ఈ క్షణమో మరో క్షణంలోనో జరగబోతోందని గత 900 రోజులుగా చెబుతూనే ఉంది. అదే మాదిరి పుతిన్ కూడా కొద్ది రోజుల్లోనే జెలెన్‌స్కీని తన కాళ్ల దగ్గరకు రప్పించుకుంటానని చెప్పాడు. రెండూ జరగలేదు. దాడుల పద్ధతులు, ఎత్తుగడలూ మారాయి. ఇంతవరకు ఎటువైపు ఎంత మంది మరణించిందీ ఎవరూ నిజం చెప్పటం లేదు.

ఉద్రిక్తతలు సడలటానికి మూడు సూత్రాలను పాటించాలని... ఈ వివాదంలో తటస్థంగా ఉన్న చైనా సూచించింది. యుద్ధ రంగాన్ని విస్తరించకుండా, పోరు మరింతగా దిగజారకుండా చూడటంతో పాటు ఏ పక్షమూ మంటను ఎగదోయవద్దని పేర్కొన్నది. తాము ఏ పక్షానికీ మారణాయుధాలను అందించటం లేదని విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పాడు.

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

మంగళగిరి బ్రాంచ్, రిజిస్టర్డ్ కార్యాలయం : 29/1, డి.నెం.ఎఫ్-427 & 428, అంకమ్మ ప్లాజా, 1వ అంతస్తు, మిద్దే సెంటర్ తెనాలి రోడ్డు. ఇ-మెయిల్: mangalagiri@canfinhomes.com. ఫోన్ : 7625079244, ల్యాండ్‌లైన్ 08645-234589, CIN : L85110KA1987PLC008699.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి

సహ-ఋణగ్రహీత : శ్రీమతి గల్లవల్లి రాజ్యలక్ష్మి, భర్త. (లేటు) గల్లవల్లి రామకృష్ణ (ప్రాతినిధ్యం వహిస్తున్నవారు గల్లవల్లి రామకృష్ణ), నివాసం డోర్ నెం.4-62/2, జయ శ్రీ దుర్గ రెసిడెన్సి, గొల్లపూడి, విజయవాడ-521225.

మీలో (లేటు) గల్లవల్లి రామకృష్ణ గారు ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా **మంగళగిరి** బ్రాంచ్ నుండి **గృహఋణ** సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతా లో **తేది.02.08.2024** నాటికి **రూ.43,64,716/- (అక్షరాల నలభై మూడు లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల పదహారు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు బకాయి ఉన్నారు.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూలు - ఎ : విజయవాడ రూరల్, గొల్లపూడి, ఆర్ఎస్ నెం.561లో, ప్లాటు నెం.28 భాగం మరియు ప్లాటు నెం.29లో ఉన్న విస్తీర్ణం 300 చ॥గ॥లలో 27 చ॥గ॥లు అవిభాజ్యమైన వాటా కలిగిన యావత్తు ఆస్తి నకు **హద్దులు : తూర్పు** : 33 అ॥ల వెడల్పు గల రోడ్, **పడమర** : ప్లాటు నెం.20, 21 భాగము, **ఉత్తరం** : ప్లాటు నెం.30, **దక్షిణం** : ప్లాటు నెం.28.

షెడ్యూలు -బి : షెడ్యూలు ఎ నందు చూపబడిన స్థలం లో ఉన్న **"వై.ఎస్.ఆర్.హోమ్స్"** నందు ప్లింత్ ఏరియా, కామన్ బాల్కని ఏరియా 1250 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు కలిగి, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.103 యావత్తు ఆస్తినకు **హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ప్లాటు నెం.102, **దక్షిణం** : ఓపెన్ టు స్కై.

పైన పేర్కొనబడిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంకు మీకు జారీచేసినది. దిగువ సంతకందారుడు సదరు నోటీసులను ఋణగ్రహీత/లు చివరిగా తెలిపిన చిరునామాల ఆవరణల యందు అతికించడమైనది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది. మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి NHB మార్గదర్శకాల ప్రకారం **ది.29.07.2024 నాటి నుండి ఎన్.పి.ఏగా వర్గీకరించబడినది.** ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం **తేది.02.08.2024** నుండి వడ్డీ+ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులైతారు. ఇంకా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

తేది : 13.08.2024
ప్రదేశం : మంగళగిరి

సం/-అధీకృత అధికారి,
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

(CIN : L85110KA1987PLC008699)
76-14-95/11, మొదటి అంతస్థు, ఆర్‌టిసి వర్క్‌షాప్ రోడ్, భవానీపురం, గొల్లపూడి, విజయవాడ-520012.
ఫోన్: 0866-2975223, 76250 79223
ఈ-మెయిల్: gollapudi@canfinhomes.com

స్వాధీనత ప్రకటన

స్థిరాస్తి కొరకు (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.31,45,625/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల నలభై ఐదు వేల ఆరు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు: శ్రీ జమ్మలమడక సుబ్రమణ్యం ప్రసాద్ & శ్రీమతి జమ్మలమడక పద్మావతి** గార్లను కోరుతూ **తేది.04.06.2024న డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.13.08.2024 న** దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.31,45,625/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల నలభై ఐదు వేల ఆరు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రెవిన్యూ డివిజన్, ఆర్.ఎస్.నెం.91/2సి, "ఉమేష్ ఎన్‌క్లేవ్" పేరున గల అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.32, 2వ అంతస్తు, బ్లాక్-బి, ఇబ్రహీంపట్నం గ్రామం & గ్రామ ప్రాంతంలో 631-06 చ॥గ॥ లేదా 527-65 చ॥మీ॥ల విస్తీర్ణంలోని యావదాస్తినకు **హద్దులు: తూర్పు:** మేక వెంకటేశ్వరరావు గారికి అమ్మిన ఆస్తి, **దక్షిణం:** కె.విజయలక్ష్మి & ఇతరుల ఆస్తి, **పడమర:** చల్లా గాయత్రిదేవి గారి ఆస్తి, **ఉత్తరం:** 21అ॥లు వెడల్పు బజార్. ఈ విస్తీర్ణంలో 56 చ॥గ॥ లేదా 46-82 చ॥మీ॥ల అవిభాజ్యపు, అనిర్దిష్టపు వాటా గల 'ఉమేష్ ఎన్‌క్లేవ్' ఫ్లాట్ నెం.302, 2వ అంతస్తు, 1173 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో అన్ని సౌకర్యాలు యాజిమెంటరీ హక్కులతో. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** వరండా & మెట్లు, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

తేది : 13.08.2024
ప్రదేశం : గొల్లపూడి

సం/- అధీకృత అధికారి
కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

దరఖాస్తుదారుల్ని ఇబ్బందులకు గురి చేయొద్దు

- గడువులోగా సమాచారమివ్వండి
- రాష్ట్ర సమాచార శాఖకు ఆర్‌టిఐ కమిషన్ ఆదేశాలు

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్ర సమాచార శాఖ దరఖాస్తుదారునికి గడువులోగా పూర్తి సమాచారం ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయడం పట్ల రాష్ట్ర సమాచార కమిషన్ (ఆర్‌టిఐ) ఆగ్రహం వ్యక్తం చేసింది. దరఖాస్తుదారుల్ని ఇబ్బందులకు గురిచేయడం తగదంటూ రాష్ట్ర సమాచార శాఖ అధికారులపై రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ ఆర్.మహబూబ్ బాష తీవ్రంగా మండిపడ్డారు. ఆర్‌టిఐ చట్టం ఉద్యమకర్త కాంద్రేగుల వెంకటరమణ 2019 ఏప్రిల్ 1 నుంచి సమాచారం ఇచ్చే తేదీ వరకు జారీ చేసిన ప్రకటనలు, ప్రసార మాధ్యమాల పేర్లు (ప్రింట్, ఎలక్ట్రానిక్ మొదలగునవి), ప్రకటనల విలువ, ఆర్‌ఒలు, చెల్లింపులు, బకాయిల వివరాలు, ప్రసార మాధ్యమాల ఎంపానల్‌మెంట్ నియమావళి కోసం 2022 నవంబర్ 16న రాష్ట్ర సమాచార శాఖకు దరఖాస్తు చేశారు. అధికారులు స్పందించకపోవడంతో ఆయన రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించారు. దీనిపై రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ ఆర్.మహబూబ్ బాష వర్చువల్ విధానంలో మంగళవారం విచారించారు. దరఖాస్తుదారు కోరిన పూర్తి సమాచారాన్ని సెప్టెంబర్ 19లోగా అందజేయాలని, అంతవరకు అప్పీలును ముగించేది లేదని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల రీత్యా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా జాప్యం చేయడం తగదన్నారు. రికార్డుల తనిఖీకి ఆహ్వానించి మళ్లీ వాయిదాలు వేస్తూ దరఖాస్తుదారున్ని ఇబ్బందికి గురిచేయడం సమంజసం కాదన్నారు. విచారణలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు, ఆర్‌టిఐ పునర్విచారణాధికారి పోతల కిరణ్‌కుమార్, ప్రజా సమాచార అధికారి బి.పూర్ణచంద్రరావు, అప్పీలుదారు కాంద్రేగుల వెంకటరమణ పాల్గొన్నారు.

శ్రీశైలంలో చిరుత సంచారం

ప్రజాశక్తి - శ్రీశైలం

నంద్యాల జిల్లా శ్రీశైలంలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. శ్రీశైలం క్షేత్రం పాతాళగంగ మార్గంలోని 110 కాటేజ్ దేవస్థానం ఎఇఒ మోహన్ ఇంటి వెనుక ప్రహరీపై నడుచుకుంటూ వచ్చి గోడ దూకి ఓ కుక్కను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించింది. కుక్క ఒక్కసారిగా అరవడంతో ఎఇఒ కుటుంబ సభ్యులు లైట్‌వేయడంతో కుక్కను వదిలేసి ప్రహరీ దూకి చిరుత వెళ్లిపోయింది. సిసి కెమెరాలో చిరుతపులి సంచారం దృశ్యాలు రికార్డ్ అయ్యాయి. ఈ సంఘటన మంగళవారం తెల్లవారుజామున సుమారు 3.20 గంటల సమయంలో చోటు చేసుకుంది. ఇళ్ల వద్దకు చిరుత పులి రావడం, జనసంచార ప్రదేశాల్లో సంచరించడంపై స్థానికులు, యాత్రికులు భయాందోళనకు గురవుతున్నారు.

డైనో పార్కులో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

విశాఖ ఆర్‌కె బీచ్ రోడ్డులోని మత్స్యదర్శిని పక్కనే ఉన్న రెస్టారెంట్ కం రిక్రియేషన్ సెంటర్‌లోని డైనో పార్క్‌లో మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 10:30 గంటల సమయంలో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. అగ్నిమాపక సిబ్బంది సుమారు గంట సేపు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాద సమయంలో డైనోపార్కులో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. ప్లేజోన్‌లోని ఆట వస్తువులు కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని భావిస్తున్నారు. ఆస్తి నష్టం సుమారు రూ.60 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇటీవల విశాఖ నగరంలోని మెడికవర్, సెవెన్‌హిల్స్ ఆస్పత్రుల్లోనూ, విశాఖ రైల్వే స్టేషన్‌లోనూ వరుసగా చోటుచేసుకున్న అగ్ని ప్రమాదాలను మరువకముందే డైనోపార్కులో అదేతీరున సంఘటన జరగడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

UNITY SMALL FINANCE BANK LIMITED

Corporate Office : Centrum House, Vidyanagari Marg, Kalina,, Santacruz (E) Mumbai 400 098

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడండి.

ఏదైతే, క్రింది సంతకందారు **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

3. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, for attachment of properties;
4. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and /or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without prior approval of the Tribunal.
5. You shall not be liable to account for the sale proceeds realized by sale of secured assets or other properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appeal before Presiding office/Registrar on **30/08/2024 at 10.30A.M** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of the Tribunal on this date: 02/08/2024

Signature of the Officer,
Authorised to Issue Summons

KVB Karur Vysya Bank Smart way to bank

కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
అసెట్ రికవరీ శాఖ, 5-8-356 నుండి 362, 3వ అంతస్తు, చిరాగ్ అలి లైన్, అబిడ్స్, హైదరాబాద్-500001, ఫోన్ : 040-23206065

ఇ-వేలం 04.09.2024
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నియమాలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి, రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తి అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకం/భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది. కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్., క్రింద వివరించిన రుణగ్రహీతల నుండి సెక్యూర్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయి రికవరీ కొరకు 04.09.2024న "ఏది ఎక్కడ ఉందో అక్కడే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు ఏమైనా ఉంది ప్రాతిపదికన విక్రయం జరుగుతుంది.

1 సికింద్రాబాద్ శాఖ : రుణగ్రహీత : 1. మెసెర్స్.జెనిత్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్స్, సర్వే నం.223, రాంపల్లి గ్రామం, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-501 301, తెలంగాణ రాష్ట్రం. ఇక్కడ కూడా : 2. మెసెర్స్.జెనిత్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్, ప్లాట్ నం.43, సర్వే నం.156/1, జవాహర్ రైల్ కాలనీ, సిఖ్ గ్రామం హైదరాబాద్-500009, తెలంగాణ రాష్ట్రం. ఇక్కడ కూడా : 3. మెసెర్స్.జెనిత్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్, డో.నం.23-14, మూల్యాంకనం నం.2815, ఆర్.ఎస్.నం.106/2/ఎ, కొండపల్లి గ్రామం మరియు పంచాయతీ, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. మేనేజింగ్ పాట్నర్ : 4. శ్రీ.జైన్ హితేష్ రమేష్ కుమార్, మెసెర్స్.జెనిత్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్, సర్వే నం.223, రాంపల్లి గ్రామం, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-501301, తెలంగాణ రాష్ట్రం. మరియు ఇక్కడ కూడా : 5. శ్రీ.జైన్ హితేష్ రమేష్ కుమార్, మెసెర్స్.జీనత్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్, సర్వే నం.156/1, జవాహర్ రైల్ కాలనీ, సిఖ్ గ్రామం హైదరాబాద్-500009, తెలంగాణ రాష్ట్రం. మరియు ఇక్కడ కూడా : 6. శ్రీ.జైన్ హితేష్ రమేష్ కుమార్, మెసెర్స్.జీనత్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్, డో.నం.23-14, మూల్యాంకనం నం.2815, ఆర్.ఎస్.నం.106/2/ఎ, కొండపల్లి గ్రామం మరియు పంచాయతీ, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. పాట్నర్ : 7. శ్రీ.రమేష్ కుమార్ ఓటర్మల్ జైన్, మెసెర్స్.జెనిత్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్, సర్వే నం.223, రాంపల్లి గ్రామం, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-501301, తెలంగాణ రాష్ట్రం. మరియు ఇక్కడ కూడా : 8. శ్రీ.రమేష్ కుమార్ ఓటర్మల్ జైన్, మెసెర్స్.జెనిత్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్, ప్లాట్ నం.43, సర్వే నం.156/1, జవాహర్ రైల్ కాలనీ, సిఖ్ గ్రామం హైదరాబాద్-500009, తెలంగాణ రాష్ట్రం. మరియు ఇక్కడ కూడా : 9. శ్రీ.రమేష్ కుమార్ ఓటర్మల్ జైన్, మెసెర్స్.జెనిత్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్, డో.నం.23-14, మూల్యాంకనం నం.2815, ఆర్.ఎస్.నం.106/2/ఎ, కొండపల్లి గ్రామం మరియు పంచాయతీ, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. హామీదారులు : 10. శ్రీ.జైన్ హితేష్ రమేష్ కుమార్, అలియాస్ హితేష్ రమేష్ జైన్, తండ్రి. శ్రీ.రమేష్ కుమార్ ఓటర్మల్ జైన్, డో.నం.1-8-50/3/10 మరియు 11/బి, ప్లాట్ నం.43, సాయి వాటిక, పి.జి.రోడ్డు, వీధి నం.11, సింధి కాలనీ, సికింద్రాబాద్-500003. మరియు ఇక్కడ కూడా : 11. శ్రీ.జైన్ హితేష్ రమేష్ కుమార్, అలియాస్ హితేష్ రమేష్ జైన్, తండ్రి. శ్రీ.రమేష్ కుమార్ ఓటర్మల్ జైన్, హౌ.నం.2-3-450, ఫ్లాట్ నం.303, బి-బ్లాక్, శ్రీ సాయి రెసిడెన్సీ, గయదీన్ బేగ్, ఎమ్.జి.రోడ్డు, నల్లగుట్ట, సికింద్రాబాద్-500010. మరియు ఇక్కడ కూడా : 12. శ్రీ.రమేష్ కుమార్ ఓట్టర్మల్ జైన్, తండ్రి. లేట్ శ్రీ ఓటర్మల్ జైన్, డో.నం.1-8-50/3/10 మరియు 11/బి, ఫ్లాట్ నం.43, శ్రీ వాటిక, పి.జి.రోడ్డు, వీధి నం.11, సింధి కాలనీ, సికింద్రాబాద్-500003. మరియు ఇక్కడ కూడా : 13. శ్రీ.రమేష్ కుమార్ ఓట్టర్మల్ జైన్, తండ్రి. లేట్ శ్రీ.ఓట్టర్మల్ జైన్, హౌ.నం.2-3-450, ఫ్లాట్ నం.303, బి-బ్లాక్, శ్రీ సాయి రెసిడెన్సీ, గయాదీన్ బాగ్, ఎమ్.జి.రోడ్డు, నల్లగుట్ట, సికింద్రాబాద్-500010. బకాయి మొత్తం రూ.31,39,07,324.69/- (ముప్పై ఒక్క కోట్ల ముప్పై తొమ్మిది లక్షల ఏడు వేల మూడు వందల ఇరవై నాలుగు రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) 31.07.2024 నాటికి దానిపై తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి.

ఆస్తి నం.5
ఇండస్ట్రియల్ స్థలం మరియు భవనం : కోల్డ్ స్టోరేజ్

ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి, కొండపల్లి గ్రామ పంచాయతీ వద్ద ఉన్న కొండపల్లి యొక్క సర్వే నం.106/2ఎలోని ఆర్.ఎస్.నం.106/2/ఎ లో తేది : 15.10.2015 నల్లపాడు ఎస్ఆర్ఓ వద్ద మెసెర్స్.జీనత్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ మేనేజింగ్ పాట్నర్ శ్రీ.హితేష్ రమేష్ జైన్ పేరు మీద ఉన్న వైడ్ రిజి.సేల్ డీడ్ డాక్.నం.8609 ఆ మొత్తం ఇండస్ట్రియల్ స్థలం కొలిచే ఏరియా 8905.6 చ.గ.లు. (ఎ.లు. 1-84 సెంట్లు. 0-744 హెక్టార్లకు సమానం) మూల్యాంకనం నం.2815, ఆర్.సి.సి. డో.నం.23-14 తో కవర్‌చేయబడిన రూఫ్ ప్లాన్ అనుబంధ బిల్డప్ ఏరియా 21000 చ.అ.లు. మరియు హద్దులు : ఎస్‌వై.నం.106/2ఎ ఎ.లు. 1-84 సెంట్లు. సరిహద్దులు : ఉత్తరం : మొవ్వ రమేష్ ఆస్తి (501'అ.లు.), దక్షిణం : దోనెపుడి చిన్ని కృష్ణ ఆస్తి (501' అ.లు), తూర్పు : దోనెపుడి పద్మావతి మరియు ఎల్.రూపావాణి ఆస్తి (160' అ.లు.), పడమర : 40' వెడల్పు విజయవాడ తిరువూరు రోడ్డు (160' అ.లు.)

రిజర్వు ధర : రూ.9,09,00,000/-, ఇఎమ్‌డి : రూ.9,09,000/-, ఇంక్రిమెంటల్ బిడ్ మొత్తం : రూ.2,00,000/-

శాఖ మేనేజర్ : సికింద్రాబాద్ శ్రీమతి. ఉయ్యూరు స్మిత- చీఫ్ మేనేజర్ : 9848042958 మరియు 040-66313462 సంప్రదించగలరు.

తదుపరి సమాచారం ఏదైనా ఉంటే క్రింది వారిని కూడా సంప్రదించండి

అసెట్ రికవరీ శాఖ, హైదరాబాద్ : శ్రీ.ఎన్. వెంకట శేష గిరిధర్-చీఫ్ మేనేజర్-9100072161, శ్రీ.సిహెచ్. వి.డి.ప్రసాద్- సీనియర్ మేనేజర్-9908853192, శ్రీ.పిఎన్ఎస్‌వి చలపతి రావు - సీనియర్ మేనేజర్-9642636999, శ్రీ.ఎమ్.జె.వాసుదేవన్- మేనేజర్-9154156477, శ్రీ.కె. శ్రీనివాసరావు- మేనేజర్-9154156478

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి బ్యాంక్ అందించిన లింక్/సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ అనగా., **www.kvb.co.in/** వేలం క్రింద ఆస్తి ఇక్కడ కూడా : మెసెర్స్.4క్లోజర్ **(BankAuctions.in)**, బ్లాక్ నం.605, ఎ, 6వ అంతస్తు, మైత్రివనం, కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500 038. సర్వీస్ ప్రొవైడర్ వెబ్ పోర్టల్ **https://bankauctions.in** కో-ఆర్డినేటర్ పేరు, సంప్రదించాల్సిన వివరాలు మరియు ఇ మెయిల్ ఐడిలు : సంప్రదించాల్సిన పేరు : శ్రీ.జయ ప్రకాష్, నం.8142000064, **prakash@bankauctions.in** ల్యాండ్ లైన్ : 040-23736405, మొబైల్ : 8142000062/66 మరియు ఇ మెయిల్ ఐడిలు : **info@bankauctions.in**

సర్ఫేసి యాక్ట్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద చట్టపరమైన 15 రోజుల నోటీసు

రుణగ్రహీత/లు మరియు హామీదారు/లు ఇ-వేలం తేదీకి ముందు నవీనమైన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు పైన పేర్కొన్న విధంగా బకాయిలను చెల్లించమని తెలియజేయడమైనది, విఫలమైతే, షెడ్యూల్ ఆస్తి వేలం వేయబడుతుంది/అమ్మబడుతుంది మరియు బ్యాలెన్స్ బకాయిలు ఏవైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందబడతాయి.

తేదీ: 12-08-2024 ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

విశ్వసనీయతకు విఘాతం

- హిండెన్‌బర్గ్ నివేదికపై పెదవి విప్పని ప్రభుత్వం
- సెబీ చీఫ్ తీరుపై జవాబు లేని ప్రశ్నలెన్నో
- అడుగడుగునా అనుమానాలు, సందేహాలే
- న్యాయ విచారణ జరపాలంటున్న నిపుణులు

న్యూఢిల్లీ : అదానీ గ్రూపు వాటాల విలువ ఒక్కసారిగా పెరిగిపోవడంపై సెబీ దర్యాప్తు జరిపింది. అప్పటికి హిండెన్‌బర్గ్ నివేదిక రాలేదు. అయితే దర్యాప్తు జరిగిన తీరుపై స్వతంత్ర విశ్లేషకులు ముక్కున వేలేసుకున్నారు. రాజకీయ ఒత్తిడుల కారణంగానే తన దర్యాప్తులో సెబీ ఉదాశీనతను, నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని వారు అభిప్రాయపడ్డారు. అదానీ గ్రూపు వాటాల విలువ హఠాత్తుగా పెరగడాన్ని సెబీ అసలు పరిగణనలోకే తీసుకోలేదు. ప్రాథమికంగా షార్ట్ సెల్లింగ్ కార్యకలాపాల పైన మాత్రమే అది దర్యాప్తు జరిపింది. ఈ వ్యవహారానికి ఈ నెల 10న హిండెన్‌బర్గ్ ఇచ్చిన తాజా ట్విస్ట్ చూస్తుంటే సెబీ విశ్వసనీయతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సెబీ ఛైర్మన్ మాధబి పూరి బచ్ వ్యక్తిగత నిజాయితీని పలువురు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

హిండెన్‌బర్గ్ నివేదిక సంచలన ఆరోపణలపై ప్రభుత్వం కానీ, సెబీని పర్యవేక్షించే ఆర్థిక మంత్రిత్వ శాఖ కానీ ఇప్పటివరకూ పెదవి విప్పలేదు. ఆదివారం రాత్రి సెబీ ఇచ్చిన వివరణ అసంతృప్తిని కలిగించింది. స్పందించడం అవసరమని భావిస్తే ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తానని సెబీ తెలిపింది. ఛైర్‌పర్సన్ పైన, సంస్థ పైన తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు స్పందించకుండా ఉండడం సరికాదు. సెబీ తరపున మాట్లాడే స్థాయి ఉన్న వ్యక్తులు స్పందించాల్సి ఉంటుంది. అది బోర్డు డైరెక్టర్ కావచ్చు లేదా ఆర్థిక మంత్రిత్వ శాఖ కావచ్చు. బోర్డు సమావేశం జరిగిందా? పత్రికా ప్రకటనలు చేసే బాధ్యతను ఎవరు స్వీకరిస్తారు? వంటి ప్రశ్నలకు ముందుగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది.

దొంగ చేతికే తాళం

గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి సంబంధమున్న మారిషస్ ఫండ్‌లో సెబీ చీఫ్, ఆమె భర్త పెట్టుబడులు పెట్టారన్నది వాస్తవం. దీనిపై ప్రస్తుతం సెబీ దర్యాప్తు జరుపుతోంది. అయితే ఆ వివరాలను మాత్రం బయటపెట్టడం లేదు. ఆ దర్యాప్తుకు నేతృత్వం వహిస్తోంది మాధబి బచ్‌యే కావడం గమనార్హం. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలోనే ఆమె గౌతమ్ అదానీతో రెండుసార్లు సమావేశమయ్యారు. దర్యాప్తుపై సుప్రీంకోర్టుకు కానీ, అది నియమించిన నిపుణుల కమిటీకి కానీ సెబీ ఎలాంటి వివరాలు ఇవ్వలేదు. ఇదిలావుండగా ఏప్రిల్‌లో మీడియాలో కొన్ని లీకులు వచ్చాయి. అదానీ స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన 12 ఆఫ్‌షోర్ ఫండ్స్‌పై దర్యాప్తు పూర్తవుతుందని, జూన్‌లో హిండెన్‌బర్గ్‌కు షోకాజ్ నోటీసు పంపుతారని వాటి సారాంశం.

అన్నీ అనుమానాలే

ట్రిడెంట్ ట్రస్ట్ కంపెనీతో మాధబి బచ్ సంబంధాలు వింతగా ఉన్నాయి. తమ దంపతుల పేరుతో ఉన్న జాయింట్ అకౌంట్‌ను తన పేరిట మార్చాలని కోరుతూ మాధబి భర్త ధావల్ బచ్ ఓ లేఖ రాశారు. అయినప్పటికీ ఆ ఖాతాలో రిజిస్టర్ చేసిన ఇ-మెయిల్ మాధబి బచ్‌దే కావడం విశేషం. పెట్టుబడుల వివరాలన్నీ దానికే వచ్చాయి. ధావల్ వాటాలను రిడంప్షన్ చేయాలంటూ 2018లో మాధబి తన ఈ-మెయిల్ నుండి ఎందుకు అభ్యర్థన పంపారు? ఈ-మెయిల్‌ను ఎందుకు మార్చలేదు? అరోగా పేరిట ఉన్న రెండు వేర్వేరు కన్సల్టెన్సీ కంపెనీల్లో తమకు వాటాలు ఉన్నాయని మాధబి బచ్, ధావల్ బచ్ ధృవీకరించారు. అరోగా పార్ట్‌నర్స్ సింగపూర్‌లోని తన వాటాలన్నింటినీ 2022 మార్చిలో భర్తకు బదిలీ చేశానని మాధబి చెప్పారు. సెబీ ఛైర్‌పర్సన్‌గా రెండోసారి నియమితురాలైన రెండు వారాలకు ఇది జరిగింది. మన దేశంలో నమోదైన అరోగా అడ్వయిజరీ ప్రైవేట్ లిమిటెడ్‌లో మాధబికి 99 శాతం వాటాలు ఉన్నాయి. 2017లో మాధబి సెబీ ఛైర్‌పర్సన్‌గా నియమితురాలైన వెంటనే ఆ రెండు సంస్థలు మూతపడ్డాయని దంపతులు తెలిపారు. అయితే హిండెన్‌బర్గ్ నివేదిక ప్రకారం మన దేశంలో నమోదైన కంపెనీ ఇప్పటికీ మనుగడలోనే ఉంది. దాని ద్వారా ఆదాయం కూడా లభిస్తోంది.

న్యాయ విచారణ అనివార్యం

మాధబి దంపతుల కథనం ప్రకారం...యునిలివర్ నుండి పదవీవిరమణ చేసిన తర్వాత ఈ కంపెనీల ద్వారా ధావల్ బచ్ తన సొంత కన్సల్టెన్సీ సేవలను ప్రారంభించారు. అరోగా ఇండియా మూతపడలేదని ఈ ప్రకటన ధృవీకరిస్తోంది. అయితే సెబీ నియంత్రణలో ఉండే సంస్థలు ఈ కంపెనీల క్లయింట్లుగా ఉన్నాయా లేవా అన్నది మాత్రం తెలియడం లేదు.

తన భర్త నడిపే కన్సల్టెన్సీలో సెబీ ఛైర్‌పర్సన్ మాధబికి 99 శాతం వాటాలు ఉన్నాయన్నది మాత్రం సుస్పష్టం. మాధబి, ఆమె భర్తకు సంబంధించిన పెట్టుబడుల వివరాలను బహిర్గతం చేస్తూ 360 వన్ వామ్ లిమిటెడ్ (ఒకప్పటి ఐఐఎఫ్ఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్) ఓ ప్రకటన విడుదల చేసింది. సెబీ విశ్వసనీయతను పునరుద్ధరించాలంటే ఈ ఆరోపణలన్నింటికీ సరైన వివరణలు ఇవ్వాల్సి ఉంటుంది. పార్లమెంటరీ కమిటీని వేసినంత మాత్రాన ఎలాంటి ఫలితం ఉండదు. సీనియర్ న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని మాజీ రెవెన్యూ కార్యదర్శి ఈఏఎస్ శర్మ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరారు. ఏదో ఓ వ్యాపార సంస్థకు కొమ్ము కాసినంత మాత్రాన దేశ ప్రయోజనాలు నెరవేరవు. సామాన్యులు తమ పొదుపు సొమ్మును షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టారు. ఈ పరిస్థితుల్లో సెబీ విశ్వసనీయత ఏ మాత్రం దెబ్బతినకూడదు.

ఎఐసిసి సమావేశంలో ఖర్గే, రాహుల్

కుల గణన కోసం 22 నుంచి కాంగ్రెస్ ఆందోళనలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం జనగణనతో బాటు కుల గణనను సత్వరమే చేపట్టాలని కోరుతూ ఈ నెల22న దేశవ్యాపితంగా ఆందోళన చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. కల గణన జరిగితే ప్రభుత్వ విధానాల రూపకల్పనలో వెనుకబడిన తరగతుల ప్రజలకు కొంతైనా న్యాయం జరుగుతుందని ఆ పార్టీ పేర్కొంది. ఇందుకోసం రాహుల్ గాంధీ నేతత్వంలో దేశవ్యాప్త బహిరంగ సభలకు కాంగ్రెస్ నిర్ణయించనున్నట్లు ఆ పార్టీ ప్రతినిధి కెసి వేణుగోపాల్ మంగళవారం నాడిక్కడ మీడియాకు తెలిపారు. అదానీతో సెబీ చీఫ్ కుమ్మక్కయ్యారని హిండెన్‌బర్గ్ వెల్లడించిన దరిమిలా స్టాక్ ఎక్స్ఛేంజి బోర్డు చీఫ్ మాధబి పురి బుచ్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌ను ఆయన పునరుద్ఘాటించారు. ఈ మొత్తం వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ చేత విచారణ జరిపించాలని కోరారు. సెబీ చీఫ్ స్కాం ఇటీవల కాలంలో చోటుచేసుకున్న అతి పెద్ద కుంభకోణమన్నారు.. ఈ స్కాంలో ప్రధాని మోడీకి ప్రమేయం ఉందని ఆయన ఆరోపించారు. పిసిసి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఎఐసిసి రాష్ట్ర బాధ్యులతో ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో మంగళవాం నాడిక్కడ జరిగిన ఈ సమావేశానికి పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రముఖుల్లో రాహుల్ గాంధీ, కేసి వేణుగోపాల్, జైరాం రమేష్, అజయ్ మాకెన్, సచిన్ పైలట్, రాజీవ్ శుక్లా తదితరులు ఉన్నారు. . త్వరలో ఎన్నికలు జరగబోయే హర్యానా, మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ, బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో ఈ అంశం ప్రధాన అజెండాగా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపైన చర్చించారు. తెలంగాణ తో పాటు మరో ఎనిమిది రాష్ట్రాల్లో పిసిసి చీఫ్‌లను మార్చనున్నట్లు తెలిసింది. ఎఐసిసిలో చేపట్టే మార్పులు చేర్పుల్లో యువతకు పెద్ద పీట వేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. కుల గణన అనేది ప్రజల డిమాండ్ అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఎన్‌డిఎ సర్కార్ నేతత్వంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగంపై ఎడాపెడా దాడులు సాగిస్తోందని ఆయన విమర్శించారు. ఎన్‌డిఎ హయాంలో దేశంలో రైలు పట్టాలు తప్పడం ఆనవాయితీగా మారిందన్నారు. రైతులకు ఎంఎస్‌పికి చట్టపరమైన హామీ కల్పిస్తూ చట్టం తెచ్చేలా ప్రభుత్వంపైన కాంగ్రెస్ ఒత్తిడి తెస్తుందన్నారు. అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మూగ, బధిరులకు ప్రత్యేక వార్తా బులెటిన్లు !

- చర్యలు తీసుకోవాలంటూ కేంద్రానికి సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ : మూగ, బధిరులకు ప్రసారభారతిలో ప్రతి రోజూ ప్రత్యేకంగా వార్తా బులెటిన్ ప్రసారం చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సుప్రీం కోర్టు మంగళవారం అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భటిని కోరింది. రోజులో కనీసం ఒక్కసారైనా ఈ వార్తా ప్రసారాలు వుండేలా చూడాల్సిందిగా కోరింది. దీనిపై సానుకూల స్పందనతో తమ ముందుకు రావాల్సిందిగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ఆదేశించారు. 'ఈ విషయంలో కోర్టు ఆదేశాల కోసం ఎదురుచూడనక్కరలేదని, రేపటి నుండే మీరు అమలు చేయవచ్చు'నని జస్టిస్ విశ్వనాథన్ చెప్పారు. దీనిపై ఐశ్వర్యా భటి స్పందిస్తూ, తక్షణమే ప్రసార భారతితో సంప్రదించి, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్‌జిఓ సంకేత్ ఫౌండేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన అనంతరం న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీ చేసింది. విజువల్ మీడియాలో, సినిమాల్లో వికలాంగులను స్టీరియోటైప్‌లో చూపించడాన్ని ఖండిస్తూ జులైలో సుప్రీం తీర్పునిచ్చింది. వికలాంగులకు కూడా సమాన హక్కులు వుండాలని స్పష్టం చేసింది. వైకల్యాన్ని అపహాస్యం చేసే చర్యలేవైనా వివక్ష కిందకే వస్తాయని వ్యాఖ్యానించింది.

వయనాడ్ బాధితుల కోసం కచేరీ

- యువ గాయని రూ.30 లక్షల విరాళం

కన్నూర్ : వయనాడ్ కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు కోసం కన్నూర్‌కు చెందిన 19 ఏళ్ల గాయని సుచేత సతీష్ కచేరీ ద్వారా రూ. 30 లక్షలు సేకరించి దాతృత్వంలో తన గొప్ప మనసు చాటుకున్నారు. 150 భాషల్లో గాన ప్రావీణ్యంతో ఇప్పటికే గిన్నీస్ బుక్‌లో స్థానం సంపాదించుకున్న సుచేత సతీష్ సోమవారం కోజికోడ్‌లో నిర్వహించిన సంగీత కచేరీ ద్వారా ఈ మొత్తాన్ని సేకరించారు. మంగళవారం ఇందుకు సంబంధించిన చెక్‌లు, డిడిలను కోజికోడ్ మేయర్ బీనా ఫిలిప్‌కు అందచేశారు. ఈ సందర్భంగా సుచేత సతీష్ మాట్లాడుతూ తనను ఆదరించిన సమాజానికి తిరిగే ఇవ్వాలనే ఆకాంక్షతోనే తాను ఈ నిధిని సేకరించినట్లు తెలిపారు. 2018లోనూ కచేరీ ద్వారా రూ.5 లక్షలు సేకరించి నాటి వరద బాధితుల సాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆమె విరాళంగా అందించారు.

ఎవరు గెలిచినా అమెరికాతో కలిసి పనిచేస్తాం : జైశంకర్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిచినా.. వారితో కలిసి పనిచేస్తామని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ మంగళవారం తెలిపారు. గత అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు బాహాటంగా మద్దతు పలికిన మోడీ సర్కార్ ఇప్పుడు స్వరం మార్చడం గమనార్హం. ప్రవాస భారతీయుల గ్లోబల్‌నెట్‌వర్క్ సంఘం ఇండియాస్పోరా నిర్వహించిన కార్యక్రమంలో జైశంకర్ మాట్లాడారు. సాధారణంగా భారత్ ఇతర దేశాల ఎన్నికలపై వ్యాఖ్యలు చేయదని, అమెరికా అధ్యక్షులు ఎవరైనప్పటికీ.. అతడు కానీ, ఆమె కానీ... వారితో కలిసి పని చేయగలమన్న పూర్తి విశ్వాసం తమకు ఉందని జైశంకర్ తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం చాలా కష్టకాలం అనుభవిస్తోందని, ఇది భారత్-అమెరికా మధ్య సహకారం కొనసాగింపునకు పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత్‌లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సంబంధాలకు ఇంతకంటే మంచి సమయం లేదని చెప్పారు. ఇండియాస్పోరా వ్యవస్థాపకులు ఎంఆర్ రంగస్వామి కూడా పాల్గొన్నారు.

తృణమూల్ సర్కార్‌కు సర్వత్రా మొట్టికాయలు

- హత్యాచారం కేసు సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు ఆదేశాలు
- సుమోటాగా విచారణ చేపట్టిన ఎన్‌హెచ్‌ఆర్‌సి
- ఘటనాస్థలాన్ని పరిశీలించిన జాతీయ మహిళా కమిషన్

కొనసాగిన ఆందోళనలు

జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా వైద్యులు, వైద్య విద్యార్థులు మంగళవారం కూడా ఆందోళనలు కొనసాగించారు. పలుచోట్ల ర్యాలీలు నిర్వహించి వైద్యుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని నినదించారు. రక్షణ కల్పించకపోతే విధులు నిర్వహించబోమని హెచ్చరించారు.

ఆందోళనలో పాల్గొనరాదంటూ ఢిల్లీ ఎయిమ్స్ హెచ్చరికలు జారీ చేసినా వైద్య విద్యార్థులు ఉద్యమాన్ని కొనసాగగించడం విశేషం.

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ తీవ్రస్థాయిలో అభాసుపాలైంది. కొల్‌కతాలోని ఆర్‌జికర్ మెడికల్ కాలేజీలో చోటుచేసుకున్న జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటనపై సర్వత్రా ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఈ కేసును తక్షణమే కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని కొల్‌కతా హైకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. బుధవారం ఉదయం 10 గంటల్లోగా కేసు విచారణ పత్రాలను సిబిఐకి అప్పగించాలని రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించింది. మరోవైపు జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి), జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు), జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసి) బెంగాల్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కడిగిపారేశాయి. ఈ కేసుకు సంబంధించిన అనేక సందేహాలను వ్యక్తం చేసిన జాతీయ కమిషన్లు తక్షణమే సమగ్ర నివేదికను సమర్పించాలని కోరుతూ సంబంధిత అధికార యంత్రాంగానికి వేర్వేరుగా నోటీసులు జారీ చేశాయి. ఇంకోవైపు ఈ అమానవీయ ఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా మంగళవారం కూడా ఆందోళనలు కొనసాగాయి. ర్యాలీలు, ధర్నాలతో వైద్య కళాశాలలు, ఆసుపత్రుల ప్రాంగణాలు దద్దరిల్లాయి. ఆందోళనల్లో పాల్గొనరాదంటూ ఢిల్లీ ఎయిమ్స్ హెచ్చరించినా..జూనియర్ డాకర్లు తమ నిరసన కొనసాగించారు. వర్షం కురుస్తున్నా ఆందోళన చేపట్టారు. 'రక్షణ కల్పించకపోతే విధులు చేపట్టం' అంటూ నినదించారు. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని వైద్య కళాశాల్లోనూ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశిస్తూ ఎన్‌ఎంసి మంగళవారం మార్గదర్శకాలు జారీ చేసింది.

పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

అమానుషమైన, దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకొని ఐదు రోజులు గడిచినా కేసు దర్యాప్తులో పురోగతి లేకపోవడం పట్ల కొల్‌కతా హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశాన్ని గగుర్పాటుకు గురిచేసిన ఘటనపై ఇంత నిర్లక్ష్యమా? అంటూ ఆక్షేపించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణను సిబిఐకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కొల్‌కతా పోలీసులపై తమకు నమ్మకం లేదని, ఈ కేసును సిబిఐకి అప్పగించాలని కోరుతూ మృతురాలి కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మంగళవారం నాడు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ శివజ్ఞానం నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. కేసును సిబిఐకి అప్పగించిన ధర్మాసనం రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని సిబిఐ అధికారులను ఆదేశించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది, సిపిఎం రాజ్యసభ సభ్యులు బికాష్ రంజన్ భట్టాచార్య వాదనలు వినిపించారు. బాధిత పోస్ట్‌మార్టం నివేదికలో పేర్కొన్న అంశాలను దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయని, గాయాల తీవ్రతను చూస్తే ఈ దారుణానికి పలువురు దుండగులు సామూహికంగా పాల్పడినట్లు సందేహించాల్సివస్తోందని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దీనికి అభ్యంతరం వ్యక్తం చేసింది. నేరానికి ఎక్కువ మంది ప్రమేయం ఉంటే గాయాల స్వభావం భిన్నంగా ఉండేదని పేర్కొంది. అయితే ప్రిన్సిపాల్‌ను నిందితుడిగా ఇంప్లీడ్ చేయాలని హైకోర్టు పేర్కొంది. రాజీనామా తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఆయనను మరో కళాశాలలో నియమించిందని దారుణమని పేర్కొంది. ఆయనను సెలవులపై పంపాలని ఆదేశించింది. కాగా ఈ ఘటన జరిగిన రోజున కళాశాల యాజమాన్యం బాధిత ఆత్మహత్య చేసుకున్నట్లుగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం ఇప్పుడు అనేక సందేహాలకు తావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నించడం దారణమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బయట పడుతోన్న విస్తుగొలిపే నిజాలు

జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటనలో విస్తుగొలిపే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వైద్యురాలిని నిందితుడు గొంతునులిమి చంపాడని, ఆ పెనుగులాటలో ఆమె థైరాయిడ్ కార్టిలేజ్ విరిగిపోయిందని పోస్టుమార్టం రిపోర్టు స్పష్టం చేసింది. అసహజ లైంగిక చర్యల, పాశవిక దాడి కారణంగా అంతర్గత అవయవాల వద్ద లోతైన గాయం అయినట్లు వెల్లడైంది. ఈ ఘటన ఆగస్టు 9న తెల్లవారుజామున మూడు గంటల నుంచి ఐదు గంటల మధ్యలో జరిగినట్లు తెలుస్తోంది. ఉదరభాగం, పెదాలు, వేళ్లు, ఎడమకాలు వద్ద గాయాలున్నాయని, ఆమె కేకలు వినిపించకుండా ఉండేందుకు తలను గోడకు అదిమిపట్టి ముక్కు, నోరు మూసివేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. మానవమృగం దాడిని ప్రతిఘటించేందుకు చేసిన ప్రయత్నంలో ఆమె ముఖమంతా గోటి గాయాలు ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఓపిక పట్టండి !

- హిందువులకు బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం విజ్ఞప్తి

ఢాకా : కొత్తగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంపై ఒక అంచనాకు రావడానికి ముందుగా 'కాస్త ఓపిక పట్టాలని అక్కడి మైనార్టీ హిందువులకు బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారు మహ్మద్ యూనస్ మంగళవారం విజ్ఞప్తి చేశారు. రాజధాని ఢాకాలోని ఢాకేశ్వరి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ హిందువులతో ఆయన భేటీ అయ్యారు. "మానవ హక్కులను, భావ ప్రకటనా స్వేచ్ఛను మనం ఇంకా నెలకొల్పాల్సి వుంది. ఇదే ప్రస్తుత మన లక్ష్యం." అని యూనస్ వ్యాఖ్యానించారు. ముందుగా మనందరం మానవులమని, అందరినీ సాటి మానవుల్లా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. చట్టం దృష్టిలో అందరూ ఒక్కటేనని, విభేదాలు సృష్టించడానికి ఆస్కారమే వుండరాదన్నారు. హసీనా ప్రభుత్వం ఈ నెల 5న కూలిపోయిన అనంతరం కొన్ని మత ఛాందసవాద శక్తులు మైనార్టీ హిందువులపై దాడులకు దిగాయి. ఆ నేపథ్యంలో యూనస్ మైనార్టీల్లో విశ్వాసం కల్పించేందుకు వారితో భేటీ అయ్యారు. మైనార్టీలపైన, ప్రార్థనా స్థలాలపైన దాడులపై వెంటనే స్పందించేందుకు వీలుగా ప్రభుత్వం ఒక హాట్‌లైన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. మైనార్టీలపై దాడులను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఒక వ్యక్తి ఒక దేశంలో ఆశ్రయం పొందినంత మాత్రాన ఆ దేశంతో సంబంధాలపై ఆ ప్రభావం వుండబోదని బంగ్లాదేశ్ కొత్త విదేశాంగ సలహాదారు తుహిద్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. హసీనా ఢిల్లీలో మకాం వేసిన నేపథ్యంలో భారత్‌తో సంబంధాల గురించి ప్రశ్నించగా ఆయన పై విధంగా సమాధానమిచ్చారు. దేశమంతా అశాంతిని తొలగించి సాధారణ పరిస్థితిని పునరుద్ధరించేందుకు పోలీసు వ్యవస్థలో పెను మార్పులు చేపట్టారు. అధికార యంత్రాంగం ప్రక్షాళనలో భాగంగా పోలీస్ ఉన్నతాధికారుల బదిలీలు చేపట్టారు. విద్యార్థుల ఆందోళనపై క్రూరంగా విరుచుకుపడిన అధికారులపై వేటు వేసినట్లు బంగ్లాదేశ్ హోం మంత్రిత్వ శాఖ తెలిపింది.

హసీనాపై హత్య కేసు

గత నెల్లో విద్యార్థుల ఆందోళనల సందర్భంగా ఢాకాలో ఒక సరుకుల దుకాణం యజమాని హత్యపై మాజీ ప్రధాని హసీనాపైన, మరి కొందరిపైన కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టాలని బంగ్లాదేశ్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అమీర్ హజ్మా, మరో ఆరుగురు వేసిన పిటిషన్‌ను ఢాకా చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు విచారణకు స్వీకరించింది.

యూరప్‌కు వడదెబ్బ

- ఒక్క ఏడాదిలోనే 50 వేల మంది మృతి
- అధ్యయనంలో వెల్లడి

బ్రసెల్స్: వాతావరణ మార్పుల ప్రభావం వల్ల యూరప్‌లో వడగాడ్పులు కనివిని ఎరుగని స్థాయిలో పెరిగాయి. గత ఏడాది వడగాడ్పుల బారిన పడి 50వేల మంది దాకా చనిపోయారని, అంతకుముందు ఏడాదితో పోల్చితే మరణాల సంఖ్య బాగా పెరిగిపోయిందని 'బార్సిలోనా ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్' వెల్లడించింది. ప్రపంచంలో అత్యంత వేగంగా వేడెక్కుతున్న ఖండంగా యూరప్ ఉందని, దీనివల్ల అక్కడి ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సంస్థ జరిపిన అధ్యయనంలో తేలింది. యూరప్‌లోని దక్షిణ ప్రాంతంలో మరీ ముఖ్యంగా గ్రీస్, బల్గేరియా, ఇటలీ, స్పెయిన్ వంటి దేశాల్లో వడగాడ్పుల బారిన పడి చనిపోయినవారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు తెలిపారు. గ్రీస్‌లో కార్చిచ్చు కూడా తోడై గత సంవత్సరం జులైలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 44 డిగ్రీల సెల్షియస్ (111 డిగ్రీల ఫారన్‌హీట్) నమోదయ్యాయి. ప్రపంచంలో ఇతర ప్రాంతాలకన్నా యూరప్‌లో ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయని ఐరాస పేర్కొంది.

రోడ్డు రవాణా కార్మికులకు సామాజిక భద్రతా చట్టం

- ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అసంఘటిత రోడ్డు ట్రాన్స్‌ఫోర్టు వర్కర్స్‌కు సామాజిక భద్రతా చట్టం చేయాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ డిమాండ్ చేశారు. ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌ఫోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) ఆఫీస్ బేరర్స్, జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 11, 12 తేదీల్లో కొల్‌కతాలో జరిగాయి. ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ అధ్యక్షుడు నేపాల్‌దేవ్ భట్టాచార్జీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.కె.దివాకరన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎ.సౌందర్‌రాజన్‌లు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ సమావేశాన్ని ప్రారంభించారు. ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య రిపోర్టును ప్రవేశపెట్టారు. సిఐటియు జాతీయ కార్యదర్శి కరుమలయన్ కూడా మాట్లాడారు. ఈ సమావేశాల్లో 16 రాష్ట్రాల నుంచి 170 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సమావేశంలో రోడ్డు రవాణా రంగం, వర్కర్ల పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)లో సెక్షన్ 106 (1), (2) వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఉబర్, ఓలాకు ప్రత్యామ్నాయంగా యాప్‌ను అభివృద్ధి చేయాలని కోరింది. మోటర్ వెహికల్ సవరణ చట్ట నిబంధనలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మాట్లాడుతూ రోడ్డు రవాణా కార్మికులు, అందులోనూ అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితి ఆందోళనకంగా ఉందని, ఎటువంటి సామాజిక భద్రతా చట్టం లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ రంగం వల్ల ఏడాదికి రూ. 5 లక్షల కోట్లు వస్తుందని తెలిపారు. అయినా కార్మికుల సంక్షేమం మరిచారని విమర్శించారు.

ముసాయిదా ప్రసార బిల్లుపై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

- మీడియా, హక్కుల కార్యకర్తల నిరసన ఫలితం

న్యూఢిల్లీ : మీడియా సంస్థలు, పౌర హక్కుల సంఘాల ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రసార సేవల (నియంత్రణ) బిల్లు తాజా ముసాయిదాను ఉపసంహరించుకుంది. ఈ బిల్లు భావ ప్రకటనా స్వేచ్ఛను హరిస్తుందని ఆయా సంస్థలు, సంఘాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అభిప్రాయాలు కోరుతూ గత నెల 24, 25 తేదీల్లో పంపిన పత్రాలను వాపసు చేయాల్సిందిగా కేంద్రం ఈ బిల్లుతో సంబంధమున్న వారిని కోరింది. భాగస్వాములందరితో విస్తృతంగా చర్చించి తాజా ముసాయిదాను ప్రచురిస్తామని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. గత సంవత్సరం నవంబర్ 10న బహిర్గతం చేసిన బిల్లు తొలి ముసాయిదా ప్రస్తావన మాత్రమే ప్రభుత్వ ప్రకటనలో ఉంది. గత నెల కొందరు ఎంపిక చేసిన వ్యక్తులు, మీడియా సంస్థలకు పంపిన రెండో ముసాయిదా గురించి అందులో ప్రస్తావించలేదు. కేంద్ర ప్రభుత్వం తాజా ముసాయిదాను బహిర్గతం చేయని విషయం తెలిసిందే. నవంబర్ 10న విడుదల చేసిన ముసాయిదాపై అనేక వ్యాఖ్యలు, సూచనలు అందాయని మంత్రిత్వ శాఖ చెబుతోంది. 'ముసాయిదా బిల్లుపై భాగస్వాములందరితో అనేక దఫాలుగా చర్చలు జరిపాం. వ్యాఖ్యలు, సూచనలు చేయడానికి అక్టోబర్ 15 వరకూ సమయం ఇచ్చాం. విస్తృత సంప్రదింపుల తర్వాత తాజా ముసాయిదా విడుదల చేస్తాం' అని మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

బియ్యం అక్రమ రవాణాకు ఆర్గానిక్ దారి!

(మొదటి పేజీ తరువాయి)

20 శాతంగా ఉంది. 2022-23, 2023-24 మధ్య ఎగుమతి పరిమాణం 71 శాతం పెరిగింది. ఇప్పుడున్న ఆర్గానిక్ బియ్యం ఎగుమతుల ధోరణిని పరిశీలిస్తే ఈ సంవత్సరం ఎగుమతులు 308 శాతం పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు తెలిపాయి. మరోవైపు అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్స్ అథారిటీ ఈ కాలంలో అధిక సంఖ్యలో ట్రాన్సాక్షన్ సర్టిఫికెట్లను (టిసి) జారీ చేసింది. టిసిలలో ఆర్గానిక్ ఉత్పత్తులు కూడా ఉన్నాయని ధ్రువీకరించాయి. 2022-23 నుంచి 2023-24 మధ్య కాలంలో టిసిల వృద్ధి రేటు 33 శాతంగా ఉంది. ఆ రెండేళ్లలో జారీ చేసిన టిసిలు 799 కాగా ఈ సంవత్సరం జులై వరకు జారీ చేసిన టిసిలు 1,325. ఏప్రిల్-జులై 2024తో పోల్చితే 66 శాతం ఎక్కువ టిసిలు జారీ అయ్యాయి. ఈ టిసిల వ్యవహారం 'అపెడా' దృష్టికి ఎందుకు రాలేదో ప్రశ్నార్థకం. కాగా ఆర్గానిక్ ఉత్పత్తులకు బ్రాండింగ్ ఇస్తామని, మార్కెటింగ్ చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఆర్గానిక్ పేరుచెప్పి రవాణాపై నిషేధం ఉన్న నాన్ ఆర్గానిక్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం చర్చనీయాంశమైంది.

మాజీ మంత్రి జోగి ఇంట్లో ఎసిబి తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

విచారణలో ఐదుగురు పేర్లు ఉన్నాయని, మరికొన్ని పేర్లు కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మాజీ మంత్రి జోగి రమేష్ పాత్రపైనా విచారిస్తున్నామని తెలిపారు. అవ్వా శేష నారాయణ ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించామని, అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని తేలిన తర్వాతే కేసు నమోదు చేశామని చెప్పారు. సర్వేయర్ రమేష్, జోగి రాజీవ్‌లను కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

ప్రభుత్వ కక్ష సాధింపులో భాగమే : జోగి రమేష్

ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తన కుమారుడిని ఎసిబి అధికారులు అరెస్టు చేశారని మాజీ మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. తాను బలహీన వర్గాల నుంచి ఎదిగిన నాయకుడినని, తన కుటుంబంపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు. ఏమీ తెలియని తన కుమారుడిని అరెస్ట్ చేసి జైలులో పెట్టాలనుకుంటున్నారని మండిపడ్డారు.

ప్రైవేటుతో పోటీ

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. డైట్ కాలేజీల్లో ఉన్న పెండింగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు.

నైపుణ్య గణన చేయండి :

రాష్ట్రంలో 1.60 లక్షల కుటుంబాల్లో 3.54 కోట్ల మంది పనిచేసే వయస్సున్న ప్రజలు ఉన్నారని, వారి నైపుణ్యాన్ని గణన చేయాల్సి ఉందని సిఎం అధికారులను ఆదేశించారు. గణన కోసం 40 వేల మంది ఎన్యుమరేటర్లు అవసరం ఉందని, స్కిల్ గణన కోసం మొత్తం ఎనిమిది నెలల సమయం పడుతుందని పేర్కొన్నారు. దీనిలో కేవలం సర్వేకి 55 నుండి 70 రోజులు పడుతుందని అంచనా వేసినట్లు అధికారులు సిఎంకు వివరించారు.

ఒక క్లాసుకు ఒక టీచర్ : లోకేష్

ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాశాఖలో తీసుకువచ్చిన నూతన విధానాలు, సంస్కరణలను సిఎంకు వివరించారు. ఒక క్లాసుకు ఒక టీచర్ అనే విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. టీచర్లపై అనవసరపు ఒత్తిడి తేవడం వల్ల ఉపయోగం ఉండదని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని యాప్‌ల భారం తగ్గించినట్లు చెప్పారు. అదే సమయంలో విద్యార్థులకు బోధన, నాణ్యత, సేవల విషయంలో మాత్రం ఎక్కడా రాజీపడటం లేదని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలు, విద్యారంగ నిపుణులతో మాట్లాడి విద్యాశాఖలో నిర్ణయాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సిఎం అంతర్గత పరీక్షలపై ఏడాది చివర్లో థర్డ్‌పార్టీ ఆడిట్ చేయాలని సూచించారు. మొత్తం విద్యావ్యవస్థను, రోజువారీ వ్యవహారాలను మానిటర్ చేయడానికి కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలను హెల్త్ ప్రోగ్రస్ కార్డులో నమోదు చేయాలని సూచించారు.

మీకోసం

బంగాళదుంప వేపుడు చేసేటప్పుడు ఉప్పునీళ్లలో ముక్కలను ఓ అరగంట నానబెడితే కూర రుచిగా ఉంటుంది.

జీవన సౌరభం

ధైర్యంగా వేసే ప్రతి అడుగులోనూ భయపెట్టే విమర్శలే వస్తుంటాయి. వింటూ ఆగిపోవడమా లేక ముందుకు సాగిపోవడమా అనేది నీ అడుగులోనే ఉంటుంది.

అల్లరి కోతి



అడవిలోన కోతి యుండె
చెట్టు పైకి ఎక్కుచుండె
పండ్లన్నీ రాల్చుచును
ఆనందము నొందుచుండె

పండ్లు నేల రాలినాయి
అన్ని మురిగిపోయినాయి
ఆకలితో ప్రాణులన్ని
ఎంతొ అలమటించాయి

అది జంతువులు చూసినాయి
వాటి కడుపులెండినాయి
బిడ్డ చేయు ఆగడాలు
తల్లికంత చెప్పినాయి

తల్లి మాటను వినదయ్యె
బిడ్డ పనులు మానదయ్యె
తల్లి పరుల వద్దకేగి
తన బాధను చెప్పదయ్యె
జంతువులన్ని వెళ్లినవి
మృగరాజుకు చెప్పినవి
సింహం కడు కోపించుచు
తల్లిని పిలిపించె అడవి

బిడ్డ చేయు పనులు వినుము
జంతువులను ఓదార్చుము
దాని గుణము మార్చవలెను
మిత్రుల సాయము కోరుము

కోతి కలిసె కుందేలును
చెప్పె కదా తన బాధను
అది బుజ్జిని పిలిపించెను
బహుమతిని ఇచ్చెదననెను

తన మాటను వినకుంటెను
మిత్రులు మాట్లాడరనెను
అది మిత్రుల పిలిపించెను
జరిగినదంతా చెప్పెను

మిత్రుల మాట విన్న కోతి
మానెదనని పలికె ప్రీతి
నాటినుండి మంచి పనులు
చేసి పొందె మిగుల ఖ్యాతి

పిల్లలార! గొప్ప పనులు
మీరు చేయకున్న చాలు
చెడ్డ పనులు మానియున్న
తల్లిదండ్రి కదే మేలు

– సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి,
99085 54535.

నేను గీసిన బొమ్మ

మలిశెట్టి సాయి ప్రణవి
4వ తరగతి, కుమార్ సిబిఎస్ఇ స్కూల్, నూజివీడు, ఏలూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

రకరకాల ఒత్తిళ్ల మధ్య జీవనం సాగిస్తున్న మనలో చాలామందికి మానసిక ఒత్తిడి పెద్ద సమస్యలా తయారైంది. దీర్ఘకాలం ఒత్తిడికి గురవ్వడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి విషయాన్ని ఎక్కువగా ఆలోచించడం వల్ల మెదడుకు వేగంగా సంకేతాలు వెళతాయి. దీని వల్ల భావోద్వేగ స్థాయిలు అధికమవుతాయి. ఇది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. దాంతో బి.పి పెరిగి బ్రెయిన్‌స్ట్రోక్, గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. కావున ఎంత మేరకు ఆలోచనలు తగ్గించుకుంటే అంత మంచిది.

ఒత్తిడి ఇలా తగ్గించుకుందాం!

పాజిటివ్ థింకింగ్ : పని ప్రదేశంలో గానీ, కుటుంబంలో గానీ ఎటువంటి సవాళ్లు ఎదురైనా జీవితం పట్ల నిరాశ, నిస్పృహకు లోనుకాకూడదు. 'ఇది కఠినమైన సమయం' అని మనసుకు చెప్పుకోవాలి. కుంగిపోకుండా ధైర్యం తెచ్చుకుని ఆ కష్టాన్ని దాటేందుకు ముందుకు అడుగు వేయాలి. స్నేహితులు, బంధువుల తోడు, సహాయం తీసుకోవాలి.

– మనతో ఉన్న ప్రతి ఒక్కరూ మనల్ని అర్థం చేసుకోవడం లేదని బాధపడుతూ ఒత్తిడికి లోనుకాకూడదు. ఎందుకంటే పుట్టిన ఊరు, పెరిగిన వాతావరం పూర్తి భిన్నంగా ఉంటాయి. కాబట్టి వారితో ఉన్న మన పరిచయ హద్దుల మేరకే మనల్ని అర్థం చేసుకుంటున్నారని అనుకోవాలి.

మాట్లాడండి : అత్తవారి కుటుంబం నుంచి గానీ, సహోద్యోగుల వైపు నుంచి గానీ, స్నేహబంధంలో గానీ పొరపాట్లు జరిగినప్పుడు బాధపడుతూ కూర్చోకండి. తప్పకుండా వారిని కలిసి మాట్లాడాలి. మీరు అలా ప్రవర్తించడానికి, మాట్లాడటానికి గల కారణాలు చెప్పండి. తప్పకుండా అర్థం చేసుకుంటారు. మీ పట్ల వ్యతిరేకత భావాన్ని తగ్గించుకుంటారు.

– నిజంగా అవతలి వారి తప్పు ఉంటే ఆ విషయాన్ని స్పష్టంగా చెప్పండి. 'మీ ప్రవర్తన నాకు ఇలా అర్థమయ్యింది' అని. అప్పుడు మీ బంధం మధ్య సానుకూల వాతావరణం నెలకొంటుంది. మోసం చేశారని మాట్లాడకుండా మౌనంగా దూరంగా ఉంచితే బంధాలు బలహీనపడతాయి. మాట్లాడుకుంటే చాలా సమస్యలు పరిష్కారమవుతాయి.

పుస్తకాలు చదవడం : 'పుస్తకం ఓ మంచి స్నేహితుడు లాంటిది' అంటారు. చిన్నపిల్లల కథలు, ప్రముఖుల జీవిత చరిత్రలు, ఆత్మకథల పుస్తకాలు చదవడం వల్ల మనలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. కొత్త విషయాలు తెలుసుకున్నామన్న తృప్తి కలుగుతుంది. అవతలి వారి జీవితాన్ని తెలుసుకుంటే, వారు ఎదుర్కొన్న కష్టాలు ముందు, మీవి చాలా చిన్నవిగా ఉంటాయి. ధైర్యం కూడా వస్తుంది. అందుకే ప్రతిరోజూ కొంత సమయం పుస్తకం చదవాలి.

కొత్త ప్రదేశం : ఊహించని పరిణామాలు, ప్రమాదాలు ఎదురైనప్పుడు తప్పకుండా మనసుకు ఊరట ఉండాలి. కొత్త ప్రదేశానికి, ఊర్లకు వెళ్లాలి. కొన్ని రోజులు అక్కడే గడిపితే ప్రశాంతత కలుగుతుంది. కొత్త వ్యక్తులతో స్నేహాన్ని ఏర్పరుచుకోవాలి. నచ్చిన వ్యక్తులతో మనసులో బాధను పంచుకోవాలి. నచ్చిన గాయని, గాయకులు పాటలు వింటుండాలి. అప్పుడే దిగులు, విచారం పోయి ఉత్సాహం కలుగుతుంది.

ఆటలడాలి : క్రీడలు శరీరానికే కాదు, మనసుకు కూడా మంచి వ్యాయామం. ఒత్తిడిని కలిగించే ఆలోచనలను ఆటలు దూరం చేస్తాయి. ఇంటి దగ్గర నలుగురు స్నేహితులతో కలిసి టెన్నిస్, చెస్, రింగ్ లాంటి ఆటలు ఆడుతుంటే మనసుకు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుంది. యోగా, ధ్యానం చేసినా మనసు ప్రశాంతంగా ఉంటుంది.

సోంపుతో ఆరోగ్యం

సాధారణంగా భోజనం చేసిన తర్వాత సరిగ్గా జీర్ణం కావడానికి సోంపు తింటుంటారు. దీనివల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. సోంపు గింజల్లో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు, అరుదైన పోషకాలు ఉన్నాయి. వీటిలో రాగి, పొటాషియం, జింక్, విటమిన్ సి, ఐరన్, సెలెలియం, మాంగనీస్, క్యాల్షియం వంటి ఖనిజాలు అధిక మొత్తంలో లభ్యమవుతాయి. ఈ గింజలను అనేక మందుల తయారీలో, వంటల్లో వాడతారు.

- ✶ సోంపు నమలడం వల్ల లాలాజలంలో నైట్రైట్ శాతం పెరుగుతుంది. ఇది రక్తపోటు సాధారణంగా ఉండేలా చూస్తుంది. ఈ గింజల్లో అధికంగా ఉండే పొటాషియం శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుతుంది.
- ✶ సోంపు శరీరంలో ఉండే ప్రాణాంతకమైన పదార్థాలను, అవసరం లేని ద్రవాలను బయటకు పంపడంలో కీలక పాత్ర పోషిస్తుంది. దీంతో మలమూత్ర నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి.
- ✶ సోంపులోని ఐరన్ హిమోగ్లోబిన్ తయారీకి తోడ్పడి రక్తహీనత నుండి కాపాడుతుంది.
- ✶ సోంపులో ఎక్కువగా ఉండే పీచు పదార్థం వల్ల ఆకలి ఎక్కువగా వేయదు. బరువు తగ్గుతారు. పోషక పదార్థాలను సంగ్రహించుకునే శక్తిని మెరుగుపరుస్తుంది. సోంపు టీ తాగటం వల్ల శరీరంలోని అధిక కొవ్వు కరుగుతుంది.
- ✶ ఆహారం జీర్ణం కావడానికి, గ్యాస్ట్రిక్‌కు సంబంధించిన ఆమ్లాలు విడుదలయ్యేలా చైతన్య పరుస్తుంది. దీనివల్ల పేగుల్లో మంట తగ్గుతుంది.
- ✶ కేన్సర్ బారిన పడకుండా కాపాడే సామర్థ్యం సోంపు గింజలకు ఉంది. వీటిల్లో కణితులు ఏర్పడకుండా, పెరగకుండా చేసే ఫలావోనోయిడ్స్, ఫినాల్స్ పదార్థాలున్నాయి. సోంపు రోజూ తినడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్, కాలేయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.
- ✶ సోంపు గింజల్లోని విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది. చర్మ కణజాలాలకు మరమ్మతులు చేస్తుంది. ప్రమాదకరమైన పదార్థాల నుంచి రక్త నాళాలకు సంరక్షణ కలిగిస్తుంది.
- ✶ శరీరంలో హార్మోన్లు సరైన పద్ధతిలో వ్యవహరించేలా చేసి రుతుక్రమ లక్షణాలను మెరుగుపరుస్తుంది. దీంతో ఇవి నొప్పి నివారిణిగా విశ్రాంతిని కలిగిస్తుంది.
- ✶ దగ్గు, జలుబు చేసినప్పుడు ముక్కు, గొంతులోని శ్లేష్మాన్ని బయటకు పంపించి సాధారణ స్థితికి తీసుకురావడంలో సహాయపడుతుంది.
- ✶ ఇందులోని ఫెలీనియం కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. హానికర పదార్థాలను పారదోలుతుంది. సోంపు టీ తాగినా, సోంపు గింజల్ని నమిలినా కాలేయం ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాలేయాన్ని ఇన్ఫెక్షన్ల బారినుంచి కాపాడుతుంది.

సరికొత్తగా మహేష్‌బాబు

హీరో మహేష్‌బాబు సరికొత్త లుక్‌లో మెరిశారు. ఈనెల తొమ్మిదో తేదీన తన పుట్టినరోజును పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లారు. అక్కడ సెలబ్రేషన్స్, విహారం పూర్తయిన అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి పయనమయ్యారు. జైపూర్ ఎయిర్‌పోర్టులో కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. పోనో టెయిల్, గుబురు గడ్డంతో సినీ ప్రియులను అలరించారు. దీనిని చూసిన నెటిజన్లు రాజమౌళి ప్రాజెక్టు కోసమే ఈ లుక్‌లో ఉన్నారని, మరికొందరైతే 'వావ్' అని కామెంట్స్ చేస్తున్నారు. రాజమౌళి దర్శకత్వంలో 'ఎస్ఎస్ఎంబీ29' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ పతాకంలో కెఎల్ నారాయణ భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు.

29న మాస్ రీ రిలీజ్



ఈనెల 29న అక్కినేని నాగార్జున పుట్టినరోజు. తన అభిమానుల కోసం 'మాస్' సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు. అక్కినేని నాగార్జున హీరోగా, రాఘవ లారెన్స్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ మూవీ మళ్లీ వెండితెరపై సందడి చేయనుంది. నాగార్జున సొంత బ్యానర్ అన్నపూర్ణ స్టూడియోస్ తెరకెక్కించిన ఈ సినిమా 2004లో విడుదలైంది. ఈ మేరకు అధికారికంగా ఒక పోస్టర్‌ను కూడా మేకర్లు విడుదల చేశారు. ఈ సినిమాలో జ్యోతిక, చార్మీకౌర్, రఘువరన్, ప్రకాష్‌రాజ్, రాహుల్‌దేవ్ కీలకపాత్రలు పోషించారు.

లాస్ ఏంజిల్స్‌కు ఒలింపిక్ పతాకం

హాలీవుడ్ నగరంలో ఎగరనున్న ఒలింపిక్ జెండా

లాస్ ఏంజిల్స్ (యుఎస్ఏ) : ఒలింపిక్ పతాకం (జెండా) 2028 విశ్వ క్రీడల ఆతిథ్య నగరం లాస్ ఏంజిల్స్‌కు చేరుకుంది. ప్రత్యేక విమానంలో పారిస్ నుంచి బయల్దేరిన లాస్ ఏంజిల్స్ మేయర్, క్రీడా బృందం సోమవారం యుఎస్ఏలో కాలుమోపారు. 'ఎల్ఏ 28' అక్షరాలతో లిఖించిన ప్రత్యేక విమానంలో అమెరికా అథ్లెట్లు, అధికారుల బృందం ఒలింపిక్ జెండాతో లాస్ ఏంజిల్స్‌కు చేరుకున్నారు. హిప్ హాప్ లెజెండ్ షకూర్ 'కాలిఫోర్నియా లవ్' బాణీలను వినిపిస్తుండగా ఒలింపిక్ జెండా లాస్ ఏంజిల్స్‌లో అడుగుపెట్టింది. 2028 ఒలింపిక్స్ సందర్భంగా ఈ ఒలింపిక్ జెండాను లాస్ ఏంజిల్స్ నగరంలో ఎగురవేయనున్నారు.

అతిపెద్ద బాధ్యత : 'ఒలింపిక్ ఆతిథ్యానికి పారిస్ సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది. ఒలింపిక్ జెండాను అందుకుని ఇక్కడికి రావటం గొప్ప గౌరవం, అతిపెద్ద బాధ్యతగా అనిపించింది. లాస్ ఏంజిల్స్ నగరం ఒలింపిక్స్‌ను గొప్పగా నిర్వహించేందుకు పని చేస్తుండగా.. అమెరికన్ ఆర్గనైజర్స్ కలిసి రావాల్సిన అవసరం ఉంది. ఒలింపిక్స్‌ను పారిస్ గొప్పగా నిర్వహించింది. లాస్ ఏంజిల్స్ నివాసం లేనివారి సమస్యను ఎదుర్కోవాల్సి ఉంది. కానీ లాస్ ఏంజిల్స్‌కు ప్రపంచంలో ఎవరికీ లేని ఆస్తి ఉంది. హాలీవుడ్ సహకారంతో ఒలింపిక్స్‌లో మ్యాజిక్ సృష్టికి అవకాశాలు పుష్కలం' అని లాస్ ఏంజిల్స్ మేయర్ కేరెన్ బాస్ తెలిపారు.

ఆధునిక ఒలింపిక్స్‌లో లాస్ ఏంజిల్స్ ఏకంగా మూడోసారి ఆతిథ్యం ఇవ్వనుం

రాజమౌళికి దక్కిన గౌరవం : రామ్‌చరణ్



ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ రూపొందించిన 'మోడరన్ మాస్టర్స్' పేరుతో టాలీవుడ్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళిపై రూపొందించిన డాక్యుమెంటరీ ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో ఆయన డైరెక్షన్, ఆర్ఆర్ఆర్, బాహుబలి సినిమాల కోసం చేసిన హార్డ్ వర్క్‌ను చూపించారు. మొత్తంగా రాజమౌళి జీవిత విశేషాలు డాక్యుమెంటరీ రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. తాజాగా ఈ డాక్యుమెంటరీపై హీరో రామ్‌చరణ్ స్పందించారు. రాజమౌళి కథ చెప్పే విధానం, డెడికేషన్ అద్భుతమంటూ కొనియాడారు. ఇలాంటి డాక్యుమెంటరీ రూపొందించటం ఆయనకు దక్కిన గౌరవమని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ బయోగ్రఫికల్ డాక్యుమెంటరీని అనుపమా చోప్రా సమర్పణలో అప్లాజ్ ఎంటర్‌టైన్మెంట్, ఫిల్మీ కంపానియన్ సంయుక్తంగా నిర్మించాయి. రాఘవ్ ఖన్నా దర్శకత్వం వహించగా తన్వీ అజింక్యా సహ దర్శకులుగా వ్యవహరించారు. ప్రస్తుతం ఈ డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

ఆరు జట్ల ఆట!

- 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్

దుబాయ్ : 2024 పారిస్ ఒలింపిక్స్ ఘనంగా ముగిశాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ సన్నద్ధత అప్పుడే మొదలైంది. ఒలింపిక్స్‌లో 1900 తర్వాత తొలిసారి క్రికెట్‌ను చేర్చారు. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను భాగం చేస్తున్నట్టు గత ఏడాది 2028 ఒలింపిక్ నిర్వహణ కమిటీ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అందుకు సంబంధించి మార్గదర్శకాలు, నిబంధనలు ఇంకా రూపొందించాల్సి ఉంది. కానీ అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐసీసీ)కి ప్రాథమికంగా సమర్పించిన ప్రణాళిక ప్రకారం మహిళలు, పురుషుల విభాగంలో ఆరు జట్ల చొప్పున పోటీ పడనున్నాయి. ఇందుకోసం ఐసీసీ ర్యాంకింగ్స్‌ను పరిగణనలోకి తీసుకోనున్నారు. వారం రోజుల వ్యవధిలో పోటీలు ముగిసేలా టీ20 ఫార్మాట్ మ్యాచులను ఐసీసీ ప్రణాళిక చేయనుంది. మహిళలు, పురుషుల మ్యాచులు ఏక కాలంలో జరిగే అవకాశం ఉంది. లాస్ ఏంజిల్స్‌లో క్రికెట్ మ్యాచులకు వేదిక ఇంకా ఖరారు కాలేదు.

ఇక 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌లో గ్రేట్ బ్రిటన్ జట్టును బరిలో నిలిపే అంశంపై ఇంగ్లాండ్, స్కాట్లాండ్ చర్చలు మొదలుపెట్టాయి. ఒలింపిక్స్‌లో గ్రేట్ బ్రిటన్ జట్లు మాత్రమే పోటీపడతాయి. ఐసీసీ ర్యాంకింగ్స్ ప్రకారం ఇంగ్లాండ్ మెన్స్, ఉమెన్స్ విభాగాల్లో అర్హత సాధించినా.. గ్రేట్ బ్రిటన్ జెండాతోనే జట్టు బరిలోకి దిగుతోంది. ఇంగ్లాండ్‌తో పాటు స్కాట్లాండ్ క్రికెటర్లు సైతం జట్టులో చోటు సాధిస్తారు. ఇందుకోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఈసీబీతో స్కాట్లాండ్ క్రికెట్ బోర్డు మంతనాలు జరుపుతుంది.

అక్రమార్కుల అరెస్ట్ తప్పదు

- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి – కాకినాడ

కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరిగిందని, అందుకు కారకులైన వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కాకినాడ కలెక్టరేట్‌లో పౌర సఫరాల శాఖ అధికారులతో ఆయన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో నాదెండ్ల మాట్లాడుతూ త్వరలోనే 41ఎ నిబంధన కింద నోటీసులు ఇచ్చి రేషన్ బియ్యం అక్రమ తరలింపు చేసిన వారిని అరెస్టు చేస్తామని తెలిపారు. ఇప్పటికే వారికి 6ఎ నోటీసులు ఇచ్చామన్నారు. క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశామని చెప్పారు. గత వైసిపి పాలనలో కాకినాడ పోర్టును అడ్డాగా చేసుకుని పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, అక్రమంగా ఇతర దేశాలకు ఎగుమతి చేశారన్నారు. కాకినాడ పోర్టులో జరుగుతున్న అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జులైలో 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. ఇందులో 26 వేల మెట్రిక్ టన్నులు పిడిఎస్ బియ్యం ఉన్నట్టు గుర్తించామన్నారు. కాకినాడ పోర్టులో అవినీతి కార్యకలాపాలను అడ్డుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా చెక్ పోస్టుల వద్ద అదనపు సిబ్బందిని నియమిస్తామన్నారు. బియ్యం అక్రమ రవాణా అంతా ఒకే కుటుంబం కనుసన్నల్లోనే జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం పోర్టులో జరిగే కార్యక్రమాలను పరిశీలించారు. ఆయన వెంట కలెక్టర్ షాన్ మోహన్, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, పౌర సరఫరాల శాఖ అధికారులు ఉన్నారు.

మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి ముందస్తు బెయిల్

ప్రజాశక్తి – అమరావతి

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి హైకోర్టులో వెసులుబాటు లభించింది. గతేడాది డిసెంబరులో మాచర్ల రూరల్ పోలీసులు పెట్టిన ఎస్‌సి, ఎస్‌టి కేసులో షరతులతో కూడిన ముందస్తు బెయిల్ ఇచ్చింది. రూ.10 వేలు విలువైన రెండు పూచీకత్తులు సమర్పించాలి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు ప్రతినెలా 1, 15వ తేదీల్లో పోలీసుల ఎదుట మూడు నెలలు లేదా చార్జిషీట్ దాఖలు చేసే వరకు హాజరుకావాలి. సాక్షులను బెదిరించరాదు. ప్రలోభాలకు గురి చేయకూడదు.. వంటి షరతులతో కూడిన ఉత్తర్వులను జస్టిస్ విఆర్ కృపాసాగర్ జారీ చేశారు. కంభంపాడు గ్రామం వద్ద ఆటోలో వెళుతున్న ఓ కుటుంబాన్ని బ్రహ్మారెడ్డి కాన్వాయి ఢీకొంది. ఆ ఘటనలో ముగ్గురు గాయపడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో బ్రహ్మారెడ్డి దాఖలు చేసిన కేసులో హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

ప్లాస్టిక్ కవర్లో పసిబిడ్డ

- శిశువు సురక్షితం

ప్రజాశక్తి–సంతమాగులూరు (బాపట్ల జిల్లా)

గుర్తుతెలియని వ్యక్తులు ఆడ శిశువును ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి.. కారు షెడ్డులో పడేసిన ఘటన సంతమాగులూరు మండలంలోని ఏలూరు దర్గాసెంటర్‌లో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. కారు షెడ్డులో నుంచి పసిబిడ్డ ఏడుపు వినిపించడంతో స్థానికులు షెడ్డును పరిశీలించారు. కారు కింద ఉన్న బిడ్డను గమనించారు. వెంటనే స్థానిక అంగన్‌వాడీ సెంటర్‌కు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఐసిడిఎస్, పోలీసుల సహాయంతో పాపను అద్దంకి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చైల్డ్ హెల్ప్ లైన్ అధికారుల సమక్షంలో 108 వాహనం ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తీసుకువెళ్లారు. ప్రస్తుతం బిడ్డ క్షేమంగా ఉందని 108 ఇఎంటి హరిబాబు తెలిపారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68